DATE: 20-07-2022 RNI NO : TELTEL/2021/81092

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 96

పేజీలు - 08
వెల: రూ 5/-

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

బుధవారం 20 జూలై, 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



సుప్రీంకోర్టులో నుపుర్ శర్మకు తాత్కాలిక ఊరట
తదుపరి విచారణ వరకు అరెస్ట్ నుంచి మినహాయింపు 2లో



నెత్తురోడిన రహదారులు
రెండు ప్రమాదాల్లో 8మంది మృతి 2లో



## నామినేషన్ దాఖలు చేసిన
# మార్గరెట్ అల్వా

న్యూఢిల్లీ,జూలై19:
విపక్షాల ఉమ్మడి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు మార్గరెట్ అల్వా.. పార్లమెంట్‌లో అల్వా నామినేషన్ దాఖలు చేసిన సమయంలో ప్రతిపక్ష నేతలు రాహుల్ గాంధీ, శరద్ పవార్, మల్లికార్జున్ ఖర్గే, సీతారాం ఏచూరి ఇతర ప్రతిపక్ష నేతలు హాజరయ్యారు. తదుపరి ఉపరాష్ట్రపతిని ఎన్నుకునే ఎన్నిక ఆగస్టు 6వ తేదీ నిర్వహించనున్న విషయం మిగతా 2లో..

## రెండోరోజు ధరలపై దద్దరిల్లిన పార్లమెంట్

- ధరలు, జీఎస్టీపై చర్చకు విపక్షాల పట్టు
- ఆందోళనలతో ఉభయ సభలు వాయిదా
- పార్లమెంట్ గాంధీ విగ్రహం వద్ద టీఆర్ఎస్ ఆందోళన
- ధరలపై కేంద్రం తీరుపై మండిపడ్డ ఎంపీలు



న్యూఢిల్లీ,జూలై19:
ధరల పెంపు, ద్రవ్యోల్బణంపై విపక్షాల ఆందోళనతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. వరుసగా రెండోరోజూ వాయిద మిగతా 2లో..



## తెలుగు రాష్ట్రాల మధ్య
# పోలవరం పంచాయితీ

- పోలవరం ఎత్తు పెంపుపై మరోసారి వివాదం
- పోలవరం ఎత్తు తగ్గించాలన్న మంత్రి పువ్వాడ
- పోలవరం ఎత్తుపై రాజకీయం చేయడం సరికాదన్న అంబటి
- పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ఇబ్బంది
- భద్రచాలానికి ముంపు ముప్పు పొంచి ఉంది
- ఎత్తు తగ్గిస్తేనే వరద ముప్పు ఉండదని వెల్లడి
- దీనిపై ఇప్పటికే ఏపీకి వివరించామన్న మంత్రి పువ్వాడ
- తెలుగు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు తేవద్దు
- పోలవరం పేరుతో కొత్త వివాదాలు చేయొద్దు
- వరదలకు పోలవరం ఎత్తుకు సంబంధం లేదు
- మంత్రి పువ్వాడ అజయ్ వ్యాఖ్యలు సరికాదన్న అంబటి

హైదరాబాద్,జూలై19:
రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పోలవరంపై మళ్లీ పంచాయతీ మొదలైంది. భద్రాచలం దగ్గర వరద ఉధృతితో పోలవరం ఎత్తు తగ్గించాలన్న డిమాండ్‌ను మళ్లీ తెరపైకి తెచ్చింది తెలంగాణ.ప్రస్తుతం వచ్చిన వరదలతో ఈ అంశం రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ వేడిని పెంచుతోంది. తెలంగాణ మంత్రి పువ్వాడ అజయ్ చేసిన వ్యాఖ్యల్ని ఖండించారు ఏపీ జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు. వరదలు వచ్చినప్పుడల్లా పోలవరం ఎత్తుపై రాజకీయం చేయడం సరికాదన్నారు అంబటి. పోలవరం పూర్తయితే భద్రాచలం ఎప్పుడూ వరదలోనే ఉంటుందన్నారు తెలంగాణ మంత్రి అజయ్‌కుమార్. 45.5 అడుగుల ఎత్తులో వరద టెంపుల్ టౌన్‌లో నిలిచి ఉంటుందని చెప్పారు. పోలవరంపై అన్ని సర్వేలు చేసిన తర్వాతే కేంద్రం అనుమతులు ఇచ్చిందన్నారు ఏపీ మంత్రి అంబటి. పోలవరంలో గేట్లు ఆలస్యంగా ఎత్తడం వల్లే ఈసారి వరద తీవ్రత పెరిగిందని విమర్శించారు పువ్వాడ. వరద వచ్చినప్పుడల్లా ఈ పరిస్థితి ఉంటుంది కాబట్టి పోలవరం ఎత్తు తగ్గించాలని డిమాండ్ చేశారు. మరోవైపు భద్రాచలాన్ని అనుకుని ఉన్న ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని డిమాండ్ చేశారు పువ్వాడ అజయ్‌కుమార్. వరద వచ్చిన ప్రతిసారీ ఆ ఐదు గ్రామాల్లో సహాయక చర్యలకు ఇబ్బందిగా మారిందన్నారు. ఈ పార్లమెంట్ మిగతా 2లో..

## కేంద్రంలో 3 లక్షల ఉద్యోగాల ఖాళీలు

- ఒక్క ఉద్యోగం భర్తీచేయలేదు
- తుమ్మితే ఊడిపోయేవి అగ్నిపథ్ ఉద్యోగాలు
- యువత ఆశల మీద నీళ్ళు చల్లుతున్నాయి
- 2లక్షల యాభైవేల ఉద్యోగాలు భర్తీ చేశాం
- ఆర్థిక మంత్రి హరీష్‌రావు మండిపాటు
- త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు
- వచ్చే రెండు నెలల్లో అందజేస్తాం



పటాన్‌చెరు,జూలై19:
బీజేపీ వర్సెస్ టీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం రోజురోజుకీ పెరుగుతోంది. తాజాగా పటాన్ చెరులో ఆర్థిక మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కెసిఆర్ 95 శాతం స్థానికులకే అందిస్తూ.. రాష్ట్రపతి ఉత్తర్వులు తెచ్చారన్నారు. అన్ని ఖాళీలు నింపుతున్నాము. 2లక్షల యాభై వేల ఉద్యోగాలు కెసిఆర్ ఇస్తే ఉన్న ఉద్యోగాలు పీకేసింది మిగతా 5లో..

## వాయిదాపడ్డ ఎంసెట్ రీ షెడ్యూల్
### ఈనెల 30, 31న నిర్వహణ!

హైదరాబాద్,జూలై19:
భారీ వర్షాలు, వరదల కారణంగా ఈ నెల 13, 14, 15 తేదీల్లో జరగాల్సిన టీఎస్ ఎంసెట్ అగ్రికల్చర్, ఈసెట్ ప్రవేశ పరీక్షలు వాయిదా పడిన సంగతి తెలిసిందే. వాయిదా పడ్డ ఈ పరీక్షల తేదీలను రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఖరారు చేసింది. ఈ నెల 30, 31 తేదీల్లో మిగతా 2లో..



## ఐదేళ్లుగా విపత్తుల్లో
# కేంద్ర సాయం శూన్యం
### బీజేపీ నేతలు కూడా సాయం చేశామని అబద్ధం చెబుతున్నారు
### కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డ టీఆర్ఎస్ నేతలు

- అఖిలపక్షం సమావేశంలో నిలదీత
- విపత్తు సాయం లెక్కలను ట్వీట్ చేసిన టీఆర్ఎస్
- రాష్ట్రాల అప్పుల ప్రజెంటేషన్ ఏంటీ
- దేశ ఆర్థిక పరిస్థితిపై చర్చ జరగాలి
- కేంద్రం అప్పులపై నిలదీసిన ఎంపీ కేశవరావు
- సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్ ఇదేనా..?
- 2018 నుంచి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు
- ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వరద సాయం అందించలేదు
- మరోసారి కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,జూలై19: తెలంగాణ, కేంద్ర ప్రభుత్వం మధ్య నిధుల అంశంలో తరచూ వివాదాలు తలెత్తుతూనే ఉంటాయి. తెలంగాణ అసలు ఏమీ సాయం చేయడం లేదని టీఆర్ఎస్ నేతలు మిగతా 5లో..

## శ్రీలంక సంక్షోభంపై సమావేశమైన
# అఖిలపక్షం
### సాయం అందిచాలని కోరిన అన్ని పార్టీలు

న్యూఢిల్లీ,జూలై19:
శ్రీలంక ఆర్థిక సంక్షోభంపై మంగళవారం అఖిలపక్ష సమావేశం జరిగింది. విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ నేతృత్వంలో అన్ని పార్టీలకు చెందిన ఎంపీలు ఈ సమావేశానికి హాజరయ్యారు.శ్రీలంకలో ప్రస్తుత పరిస్థితిని జైశంకర్ ఎంపీలకు వివరించారు. ఈ సమావేశానికి నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూఖ్ అబ్దుల్లా, డీఎంకే నేత టీఆర్ బాలు, ఎండీఎంకే నేత వైకో, ఏడీఎంకే నేత తంబిదురై, కాంగ్రెస్ నుంచి పి. చిదంబరం, వైఎస్సార్సీపీ నుంచి మిగతా 2లో..

## సూక్ష్మ పరిశీలన.. లోతైన విశ్లేషణ
# సీఎం కేసీఆర్ సొంతం

- కేసీఆర్ తో 22 ఏళ్ల అనుబంధంలో నేను గమనించిన అంశాలివీ
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్



హైదరాబాద్ జులై 19 (ప్రజా మంటలు) :
సూక్ష్మ పరిశీలన లోతైన విశ్లేషణ అనేది రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సొంతము రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.అమెరికా కొలంబియా యూనివర్సిటీ ప్రముఖ ఆర్థికవేత్త, సీజిస్ సంస్థ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కార్తిక్ మురళీధరన్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ ( టీ.ఎస్.డి.పి.ఎస్ ), డైరెక్టర్ రేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ సంస్థలు సంయుక్తంగా ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి. లో నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గన్నారు. మిగతా 5లో..

## వరద నష్టం అంచనాలకు తెలంగాణకు కేంద్ర బృందం
### కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిసిన తరుణ్ చుగ్, బండి సంజయ్

- వరద నష్టాన్ని, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చ

హైదరాబాద్,జూలై19:
వరద నష్టం అంచనాలకు కేంద్ర బృందం తెలంగాణకు రానుంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ తరుణ్ చుగ్ కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిసి పరిస్థితి మిగతా 2లో..

## వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

- ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్న వారికి
- 45 రోజులలో డబుల్ బెడ్ రూమ్ లు
- సంక్షేమ శాఖల మంత్రి ఈశ్వర్



ధర్మపురి జూలై 19 (ప్రజా మంటలు) :
ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు, గోదావరి వరదలకు నష్ట పోయిన బాధితులను అన్ని విధాలా ప్రభుత్వం పక్షాన ఆదుకుంటామని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ హామీ ఇచ్చారు. మంగళవారం ధర్మపురి మండలం లోని ఆరేపెల్లి గ్రామంలో కాలి నడకన వరదలతో దెబ్బతిన్న రోడ్లు, ఇండ్లు స్వయంగా పరిశీలించారు. భారీ వర్షాలు, వరదలతో ఇండ్లు కూలి ఆస్తినష్టం సంభవించిన 8 కుటుంబాలకు ప్రభుత్వ పక్షాన ఒక్కో కుటుంబానికి 5200 రూ నగదు చొప్పున 41,600/- రూ అందించారు. ఈ సందర్భంగా మిగతా 5లో..

## ప్రజానాడి




## భద్రాచలం రైతులకు
# తీరని నష్టం
### ఇంకా బురదలోనే ముంపు గ్రామాలు

- కోలుకోవడానికి సమయం పట్టే అవకాశం
- గోదావరికి తగ్గుముఖం పట్టిన వరద
- ఆలయం చుట్టూ తొలగని బురద
- భద్రాద్రి జిల్లాలో వరద సహాయక చర్యలు
- అధికారులతో సమీక్షించిన సీఎస్ సోమేశ్ కుమార్
- భారీవరదలతో కాళేశ్వరం కరకట్టకు దెబ్బ
- వందమీటర్ల మేర కొట్టుకు పోయిన కరకట్ట



భద్రాచలం/భూపాలపల్లి,జూలై19: గోదావరి వరద తీరప్రాంతానికి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ప్రస్తుతం గోదావరి వరద తగ్గుముఖం పట్టినా భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపాడు, మణుగూరు, పినపాక, అశ్వాపురం మండలాల్లోని 114 గ్రామాలు ముంపునకు గురవగా.. ఇంకా 71గ్రామాలు వరదలోనే మిగతా 5లో..

## నామినేషన్ దాఖలు చేసిన
# మార్గరెట్ అల్వా

తెలిసిందే.. ప్రస్తుత ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు పదవీకాలం ఆగస్టు 10వ తేదీతో ముగియనుంది..ఇక, నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా మీడియాతో మాట్లాడిన మార్గరెట్ అల్వా%ౌా% ఇది నిస్సందేహంగా కఠినమైన ఎన్నికలే, కానీ, సవాలును స్వీకరించడానికి నేను భయపడను అని స్పష్టం చేశారు.. తన అభ్యర్థిత్వానికి మద్దతిచ్చిన ప్రతిపక్షాలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. 80 ఏళ్ల అల్వా.. అధికార ఎన్డీఏ అభ్యర్థి జగదీప్ ధన్‌కర్‌పై పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత, రాజస్థాన్ మాజీ గవర్నర్ అయిన అల్వాను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఉమ్మడి ప్రతిపక్షాల అభ్యర్థిగా ఆదివారం ఏకగ్రీవంగా ప్రకటించారు. మరోవైపు.. తనను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్డీఏ ఖరారు చేయడంతో.. పశ్చిమ బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు జగదీప్ ధన్‌కర్.. ఇప్పటికే ఆయన నామినేషన్ కూడా దాఖలు చేశారు. ఆ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ తదితరులు హాజరయ్యారు. ఇక, భారత రాష్ట్రపతి ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్ సోమవారం ముగిసిన విషయం తెలిసిందే.. వివిధ రాష్ట్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు ఢిల్లీకి చేర్చారు.. ఈ నెల 21వ తేదీన ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటించనున్నారు.. 25న కొత్త రాష్ట్రపతి ప్రమాణం చేయనున్నారు.

## శ్రీలంక సంక్షోభంపై సమావేశమైన
# అఖిలపక్షం

మొదటిపేజీ తరువాయి..

విజయసాయి రెడ్డితో పాటు ఇతర పార్టీల ఎంపీలు హాజరయ్యారు. అంతకుముందు ఆదివారం పార్లమెంట్ సమావేశాలకు ముందు జరిగిన సమావేశంలో తమిళ పార్టీలు డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలు శ్రీలంక సంక్షోభంలో భారత్ జోక్యం చేసుకోవాలని కోరాయి. శ్రీలంకలో తమిళ జనాభా పరిస్థితితో పాటు రాష్ట్రంలోకి శరణార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉండటంతో తమిళ పార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇటీవల జరిగిన సమావేశంలో ప్రధాని నరేంద్రమోదీకి, విదేశాంగ శాఖ జైశంకర్ కు తమిళనాడు సీఎం స్టాలిన్ శ్రీలంకలో తమిళ ప్రజల పరిస్థితి గురించి ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీలంకల సంక్షోభ సమయంలో సహాయక సామాగ్రిని పంపించాలని సీఎం స్టాలిన్, కేంద్రాన్ని కోరారు. సంక్షోభ సమయంలో శ్రీలంకకు 3.8 బిలియన్ డాలర్ల సహాయాన్ని అందించేందుకు భారత్ అందించింది. సంక్షోభ సమయంలో ఏ



దేశం శ్రీలంకను ఆదుకోకపోగా.. ఇండియానే శ్రీలంకకు సాయాన్ని అందిస్తోంది. ఇప్పటికే శ్రీలంకకు నిత్యావసరాలు, ఇంధనం, ఎరువులు, ఔషధాలను ఇండియా అందించింది. వీటి విలువ 1.5 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇప్పటికే అక్కడి ప్రభుత్వం భారత్ తమకు సాయం చేయాలని కోటరుతోంది. అక్కడి క్రికెటర్లు భారత్ ను శ్రీలంకకు పెద్దన్నగా పేర్కొంటూ..ఆపద సమయంలో తమకు అండగా నిలిచినందుకు ప్రశంసలు కురిపిస్తోంది. చివరకు డ్రాగన్ దేశం చైనా కూడా భారత్ సాయాన్ని కొనియాడింది. ఇదిలా ఉంటే నేడు శ్రీలంక అధ్యక్ష ఎన్నికలు జరగబోతున్నాయి. శ్రీలంక గత ఏడు దశాబ్దాల్లో ఎక్కడా లేని విధంగా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. శ్రీలంకలో గత ఆదివారంతో నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు ప్రారంభమై వంద రోజులు పూర్తయ్యాయి.

## తెలుగు రాష్ట్రాల మధ్య
# పోలవరం పంచాయితీ

మొదటిపేజీ తరువాయి..

సమావేశాల్లోనే చట్టాన్ని మార్చి ఎటపాక, పురుషోత్తపట్నం, కన్నాయిగూడెం, పిచుకలపాడు, గుండాల పంచాయతీలను తెలంగాణలో కలపాలని డిమాండ్ చేశారాయన. తెలంగాణ మంత్రి పువ్వాడ చేసిన వాదనను తోసిపుచ్చారు అంబటి రాంబాబు. పోలవరంలో 45.72 అడుగుల ఎత్తులో నీరు ఉన్నా భద్రాచలానికి ఎలాంటి నష్టం ఉండదన్నారు. ప్రతిసారీ పోలవరం ఎత్తుపై వివాదం రేపడం సరికాదన్నారు. ఏదైనా ఉంటే కేంద్రంతోనే చర్చించుకోవాలని తెలంగాణకు సూచించారు అంబటి. పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ఇబ్బంది కలుగుతున్న మాట వాస్తవమేనని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. పోలవరం ఎత్తు పెంచితే మరింత ప్రమాదం ఉంటుందన్నారు. దీంతో భద్రాచలానికి ముప్పుగా పరిణమించిందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులతో కలసి మంగళవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. పోలవరం వల్ల భద్రాచలానికి ముంపు ముప్పు ఉందని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం ఎత్తు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆ ప్రాజెక్టు వల్లే ఇప్పుడు భద్రాచలంలో వరద ప్రవాహం నెమ్మదిగా తగ్గుతోందని చెప్పారు. భద్రాచలంలో వరద సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు పువ్వాడ వివరించారు. వరద నుంచి శాశ్వత పరిష్కారానికి వెయ్యి కోట్ల రూపాయలను సీఎం కేసీఆర్ ప్రకటించారని అన్నారు. పోలవరం వల్ల గోదావరి ప్రవాహం స్లోగ వెళ్తోందన్నారు.పోలవరం ఎత్తు తగ్గించాలని గతంలో ఏపీని కోరామని చెప్పారు.సీఎం రోడ్డు మార్గాన వచ్చి వరద బాధితులను కలిశారని అన్నారు. వరద బాధితులను ముంపు ప్రాంతాల నుంచి తరలించి శాశ్వత గృహాలు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను కొనసాగిస్తున్నామని మంత్రి అజయ్ చెప్పారు. పోలవరం ఎత్తు తగ్గించాలని డిమాండ్ చేశారు. పోలవరం పూర్తయితే భద్రాచలం వద్ద 45 అడుగుల వరద ఉంటుందని చెప్పారు. భద్రాచలం ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు పువ్వాడ తెలిపారు.భద్రాద్రి ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టినట్లు పువ్వాడ వెల్లడించారు. ముంపు వల్ల 840 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని వెల్లడించారు. ఇప్పటి వరకు 220 గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించినట్లు చెప్పారు. బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశామన్నారు. దాదాపు 72 అడుగుల గోదావరి ప్రవాహం, 25లక్షల క్యూసెక్కుల నీళ్లు వచ్చాయి. పోలవరం ప్రాజెక్టు వల్ల వరద ప్రవాహం నెమ్మదిగా తగ్గుతోంది. పోలవరం ఎత్తు తగ్గించాలని మేము చాలా సార్లు డిమాండ్ చేశాం. భద్రాచలం కరకట్ట ఎత్తు మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కరకట్ట నిర్మాణం కోసం నిపుణుల బృందం పంపి త్వరలోనే నిర్మాణం చేపడతాం అని సీఎం అన్నారు. వరదల వల్ల 8 సబ్ స్టేషన్లకు ఇబ్బంది కలిగితే అన్నింటిని పునరుద్ధరించాం. 240 గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరణ చేపట్టామని పువ్వాడ అజయ్ తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలందరూ తిరిగి ఇళ్లలోకి వెళ్తున్నారని పువ్వాడ అజయ్ తెలిపారు. వరదల వల్ల 25వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించి నట్లు చెప్పారు. ఇంతటి భారీ వర్షాలకు ఒక్క ప్రాణం పోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని వెల్లడించారు. వరదల వల్ల 8 వేల కుటుంబాలు తీవ్రంగా ప్రభావితమైందని చెప్పారు. వరదల వల్ల ప్రభావితమైన కుటుంబాల ఖాతాల్లోకి నేటి నుంచి పరిహారం జమ చేస్తామని పువ్వాడ పేర్కొన్నారు.



పోలవరం ప్రాజెక్టుతోనే భద్రాచలానికి ముంపు పొంచి ఉందని తెలంగాణ మంత్రి పువ్వాడ అజయ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఇప్పటికే ఈ వ్యాఖ్యలపై పువ్వాడకు విద్యాశాఖ మంత్రి బొత్స కౌంటర్ ఇవ్వగా.. తాజాగా జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. తెలుగు రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఎలాంటి గొడవలు లేవని.. కొత్తవి సృష్టించేందుకు ప్రయత్నించొద్దని కోరారు. పోలవరం ఎత్తుపై కొత్త వివాదాన్ని సృష్టించొద్దని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పోలవరంతోనే భద్రాచలం మునిగిపోయిందనడం సరికాదని సూచించారు. 45.72 మీటర్ల ఎత్తు వరకు కేంద్రం అనుమతులు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. అన్ని అంశాలు పరిశీలించాకే పోలవరానికి అనుమతులు వచ్చాయన్న అంబటి.. పోలవరం ముంపు ఉంటుందనే 7 మండలాలను ఏపీలో కలిపారని గుర్తుచేశారు. వరదల సమయంలో రాజకీయాలు తగవని మంత్రి అంబటి హితవు పలికారు. తెలంగాణ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ 5 గ్రామాలు ఇచ్చేయాలని అంటున్నారని.. భద్రాచలం ఇవ్వాలని అడిగితే ఇచ్చేస్తారా అని ప్రశ్నించారు. ఏదైనా సమస్య ఉంటే కేంద్రంతో మాట్లాడాలని గానీ, ఇలా వివాదం చేయకూడదని అన్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఘర్షణ అవసరం లేదని, అందరం కలిసి మెలసి ఉండాల్సిన వాళ్లమని తెలిపారు. హైదరాబాద్ లేక్‌వ్యూ అతిథి గృహంలో మీడియాతో మాట్లాడిన అంబటి.. గోదావరికి వరదలు వచ్చినప్పుడు తెలంగాణ, ఏపీలో కొన్ని ప్రాంతాలు నీట మునుగుతాయని వెల్లడించారు. మనిద్దరం తెలుగు వాళ్లమే. తెలంగాణలో మీరు, ఏపీలో మేము పరిపాలన చేస్తున్నాం. రెండు రాష్ట్రాల మధ్య ఎలాంటి వివాదాలు లేవు. కొత్త వివాదాలు తీసుకురావొద్దు. నిబంధనల ప్రకారం పోలవరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు కేంద్రమే ఇచ్చింది. 7 మండలాలకు పోలవరం వల్ల ఇబ్బంది ఉంటుందనే వాటిని ఏపీలో కలిపారు. భద్రాచలంలో వరదలు వస్తే పోలవరం ఎలా కారణమవుతుంది ? అన్ని సర్వేలు చేసిన తర్వాతే కేంద్రం అనుమతులు మంజూరు చేసింది. మీరు 5 గ్రామాలు ఇవ్వమంటే.. భద్రాచలం మాది అంటాం.. ఇస్తారా ? 5 గ్రామాలు తెలంగాణకు కావాలంటే కేంద్రాన్ని అడగండి. పోలవరం ఎత్తు విషయంలో సీడబ్ల్యూసీకి సమాచారం ఇచ్చాకే నిర్ణయం తీసుకున్నాం. గోదావరి , కృష్ణా బోర్డులు ఉన్నాయి కదా.. వాటిని సంప్రదించకుండా టీవీలో మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున భారీ వర్షం పడినప్పుడు వరదలు రావడం సహజం. భద్రాచలంలో కొత్తగా నీళ్లు రాలేదు. 1986లో 75 అడుగుల వరకు వచ్చాయి. సమస్యల పరిష్కారం కోసం మాత్రమే ప్రభుత్వాలు పని చేయాలి. పోలవరం వల్లే తెలంగాణ గ్రామాలు మునుగుతున్నాయా అనేది సీడబ్ల్యూసీని తెలంగాణ అడగాలి. నిజంగా సమస్య ఉంటే ముఖ్యమంత్రులు ఉన్నారు కదా.. వారు చూసుకుంటారని అంబటి రాంబాబు అన్నారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు పై మంత్రి అంబటి రాంబాబు సంచలన విషయాలు చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ ఇప్పట్లో పూర్తి కాదని ఆయన తేల్చి చెప్పారు. దశలవారీగా మాత్రమే పోలవరం పూర్తి చేయడం కుదురుతుందని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామన్నారు. త్వరలో పోలవరం ప్రాజెక్ట్‌పై శ్వేతపత్రం విడుదల చేస్తామని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పోలవరం పనులు 75 శాతం అయిపోయాయని అప్పుడు టీడీపీ నేతలు చెప్పారు. కేవలం 25 శాతం పనులు కూడా వైసీపీ ప్రభుత్వం చేయలేకపోతోందని కొంతకాలంగా టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు.

# నెత్తురోడిన రహదారులు

రెండు ప్రమాదాల్లో 8మంది మృతి

బాచుపల్లిలో విషాద ఘటన

కారును ఢీకొట్టిన లారీ

కారులోని నలుగురు అక్కడికక్కడే మృతి

నలుగురూ ఒకే కుటుంబ సభ్యులుగా గుర్తింపు

ఉట్నూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం

నలుగురు యువకులు దుర్మరణం



హైదరాబాద్,జూలై19: రాష్ట్రంలో రహదారులు నెత్తురోడాయి. రెండు చోట్ల జరిగిన ప్రమాదాల్లో 8 మంది అసువులు బాసారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని బాచుపల్లిలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందని నలుగురు సభ్యులు సోమవారం (జులై 18) ఉదయం జరిగిన ఘోర కారు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకెళ్తే.. బాచుపల్లి క్రాంతినగర్ కాలనీలో నివాసముంటున్న పూర్ణిమా రంజన్ (30) స్థానికంగా ఉన్న సిల్వర్ ఓక్స్ స్కూల్‌లో మూడేళ్లుగా ఇంగ్లిష్ టీచర్‌గా పనిచేస్తున్నారు. ఈమె భర్త ప్రదీప్ సక్సేనా (35) ప్రైవేటు ఉద్యోగి. వీరికి కుమారుడు జతిన్ (12), కుమార్తె మోహిన్ (7) సంతానం. మోహిన్ కూడా తల్లి పనిచేస్తున్న పాఠశాలలోనే మూడో తరగతి చదువుతోంది. వరుస వర్షాల నేపథ్యంలో తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పూర్ణిమా కుటుంబ సభ్యులతో కలిసి వారి సొంత కారులో బయటకు వెళ్లారు. ఐతే సరదాగా ఇంటినుంచి బయటికి వెళ్లిన వీరిని లారీ రూపంలో మృత్యువు కబలించింది. కర్ణాటక రాష్ట్రం సింధనూరు పట్టణం దాటి హైదరాబాద్ వైపు వెళ్తుండగా బాలయ్య క్యాంపు వద్ద ఎదురుగా వస్తున్న లారీ హఠాత్తుగా కారును ఢీకొట్టి, తుప్పల్లోకి ఈడ్చుకుపోయింది. ఈ ఘటనలో కారు నుజ్జవ్వగా అందులోనున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బెళగానూరు గ్రామీణ పోలీసులు హుటాహుటీనా అక్కడికి చేరుకుని జేసీబీ సహాయంతో మృత దేహాలను బయటికి తీశారు. మృతులు ప్రదీప్ సక్సేనా, పూర్ణిమ, జతిన్, మోహిన్‌గా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారయ్యాడు. మృతదేహాలను సింధనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనా స్థలంలో మోహిన్ చదువుతున్న పాఠశాల గుర్తింపు కార్డు దొరకడంతో ప్రమాద సమాచారాన్ని పోలీసులు స్కూలుకు అందించడంతో ఈ వార్త వెలుగులోకొచ్చింది. ఆదిలాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని పులి మడుగు మూలమలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మరో యువకుడిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఉట్నూర్ ఎస్ ఐ సుమన్ భరత్ తెలిపిన వివరాల ప్రకారం..ఉట్నూర్ కు చెందిన షాబాజ్ అనే యువకుడు హర్ష అనే వ్యక్తితో కలిసి ద్విచక్ర వాహనంపై ఆదిలాబాద్ వెళ్తుండగా మరో ఇద్దరు మోను రామ్, రవి గైక్వాడ్ లు మరో టూవీలర్ వాహనంపై ఉట్నూరు వైపు వస్తుండగా ఒక్కసారిగా ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టాయి. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించినట్టుగా ఎస్ఐ వివరించారు. ప్రమాద స్థలాన్ని సందర్శించిన ఎస్ఐ పంచనామా అనంతరం మృతదేహాలను ఉట్నూర్ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించారు.

## రెండోరోజు ధరలపై దద్దరిల్లిన పార్లమెంట్

మొదటిపేజీ తరువాయి..

పర్వం సాగింది. దీంతో పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడ్డాయి. ధరల పెంపు, ద్రవ్యోల్బణం పెరుగుదలకు నిరసనగా ప్రతిపక్షాలు నిరసన తెలిపాయి. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్య నాయుడు, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఉభయ సభలను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. రాజ్యసభలో కాంగ్రెస్ సహా ఇతర విపక్ష పార్టీలు ధరల పెంపుపై ఆందోళన చేపట్టాయి. కొందరు సభ్యులు వెల్‌లోకి దద్దరిల్లుతోంది. ద్రవ్యోల్బణం, గ్యాస్, ఇతర నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై విపక్ష ఎంపీలు ఆందోళన చేస్తున్నారు.ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాల ఎంపీలు నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శించారు. స్పీకర్ ఓం బిర్లా ముఖానికి అడ్డంగా ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. విపక్ష సభ్యులపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా గౌరవాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి అంశంపై చర్చకు సిద్ధమన్నారు. సభ నిబంధనలకు విరుద్ధంగా ప్లకార్డులు ప్రదర్శించడం సరికాదన్నారు. ఈ క్రమంలో సభను వాయిదా వేశారు. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో లేవని అంటూ టిఆర్ఎస్ ఆందోళనకు దిగింది. ద్రవ్యోల్బణం పెరగడంతో నేపథ్యంలో సామాన్యుడి జీవనం అస్తవ్యస్తమవుతోంది. ధరలను నియంత్రించడంలో కేంద్ర



దూసుకెళ్లగా.. ఛైర్మన్ వెంకయ్య నాయుడు సభను మంగళవారానికి వాయిదా వేశారు. విపక్ష సభ్యుల ఆందోళనతో లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటకు వాయిదా పడింది. లోక్ సభ ప్రారంభం అయిన కాసేపటికే ప్రతిపక్ష ఎంపీలు ధరల పెరుగుదలపై భగ్గమన్నారు. జీఎస్టీ, నిత్యావసర ధరల పెంపునకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. వెల్‌లోకి ప్రవేశించి ఆందోళనను మరింత ఉధృతం చేశారు. స్పీకర్ పోడియంను చుట్టుముట్టి నినాదాలు చేశారు. స్పీకర్ ఓ బిర్లా విపక్ష సభ్యులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసినా..వారు నిరసనలను మానుకోలేదు. దీంతో స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను మధ్యాహ్నం వరకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ధరల పెరుగుదల, జీఎస్టీపై పార్లమెంట్ ప్రభుత్వం విఫలం అవుతున్న నేపథ్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర సమితి ఎంపీలు పార్లమెంట్‌లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. లోక్‌సభ, రాజ్యసభకు చెందిన టీఆర్ఎస్ ఎంపీలు గాంధీ విగ్రహం ముందు ప్లకార్డులు ప్రదర్శించి, మోదీ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేశవరావు, నామానాగేశ్వరరావు, సంతోష్, దీపకొండ దామోదర్‌రావులతో పాటు ఇతర ఎంపీలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. అయితే ధరల పెరుగుదల అంశంపై అంతకుముందు ఉభయసభలు వాయిదా పడ్డాయి. లోక్‌సభ, రాజ్యసభలోనూ విపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకువెళ్లి ఆందోళన చేపట్టారు. రెండు సభలూ మధ్యాహ్నం 2 వరకు వాయిదాపడ్డాయి.

## వరద నష్టం అంచనాలకు తెలంగాణకు కేంద్ర బృందం


మొదటిపేజీ తరువాయి..

వివరించారు. తెలంగాణలో వరదల వల్ల సంభవించిన నష్టాన్ని, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అమిత్ షాకు వివరించారు. వెంటనే స్పందించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా... హోంశాఖ ఆధ్వర్యంలోని ఉన్నత స్థాయి బృందాన్ని తక్షణమే తెలంగాణకు పంపాలని నిర్ణయించారు. హైపవర్ కమిటీ అంచనా వేసి కేంద్రానికి నివేదిక ఇవ్వనుంది. వరద సాయంపై టీఆర్ఎస్ బీజేపీ మధ్య పరస్పర విమర్శలు వరదల సహాయ చర్యల విషయంలో బీజేపీ, టీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం ప్రారంభమయింది. బాధితుల్ని ఆదుకోవడం లేదని రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే ఇంత భారీగా వరదలు వచ్చినా కేంద్రం కనీసం ఒక్క సారి కూడా పట్టించుకోలేదని కొన్ని లక్షల మంది ఇబ్బంది పడుతున్నా .. కేంద్ర ప్రభుత్వం కనీస సాయం చేయలేదన్న విమర్శలు టీఆర్ఎస్ వైపు నుంచి వస్తున్నాయి. తెలంగాణపై మీకున్న చిత్తశుద్ధి అదేనా అని అధికార పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. వరద నష్టం అంచనాలను పంపకుండా కేంద్రం ఎలా సాయం చేస్తుందని బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. వరద నష్టం అంచనాలు కూడా తయారు చేయడం రాదని విమర్శిస్తున్నారు. అయితే వరద బాధితులకు సరైన సాయం చేయకుండా వీరు రాజకీయం ప్రారంభించడంతో బాధితుల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంలో టీఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టేందుకు బీజేపీ నేతలు హుటాహుటిన ఢిల్లీ వెళ్లి కేంద్రమంత్రికి తమ విజ్ఞప్తిని తెలిపారు. అమిత్ షా కూడా టీమ్‌ను పంపడానికి అంగీకరించారు. అయితే వరద నష్టం అంచనాకు హోంశాఖ నుంచి బృందాలు ఎందుకు వస్తాయన్న సందేహం టీఆర్ఎస్ నేతలు వ్యక్తం చేస్తున్నారు. సహాయ కార్యక్రమాలకు సాయం కోసం బృందాలను పంపమంటే హోంశాఖ పంపుతుందని కానీ వరద నష్టం అంచనా వేసేది హోంశాఖ కాదని చెబుతున్నారు. ముందు ముందు ఈ అంశంపై రాజకీయం చోటు చేసుకునే అవకాశం ఉంది.

## వాయిదాపడ్డ ఎంసెట్ రీ షెడ్యూల్

మొదటిపేజీ తరువాయి..

ఎంసెట్ అగ్రికల్చర్ ప్రవేశ పరీక్షను, ఆగస్టు 1న ఈసెట్, ఆగస్టు 2 నుంచి 5వ తేదీ వరకు టీఎస్ పీజీఈసెట్




ప్రవేశ పరీక్షలను నిర్వహించనున్నారు. ఆయా వెబ్‌సైట్‌ల నుంచి సంబంధిత అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి సూచించారు.

## సుప్రీంకోర్టులో నుపుర్ శర్మకు తాత్కాలిక ఊరట

**తదుపరి విచారణ వరకు అరెస్ట్ నుంచి మినహాయింపు**
**విచారణను ఆగస్ట్ పదికి వాయిదా వేసిన ధర్మాసనం**

న్యూఢిల్లీ,జూలై19: సుప్రీంకోర్టులో నుపుర్ శర్మకు తాత్కాలిక ఊరట లభించింది. వివాదాస్పద వ్యాఖ్యల వ్యవహారంలో బీజేపీ మాజీ అధికార ప్రతినిధి నూపుర్ శర్మకు తాత్కాలిక ఉపశమనం దక్కింది. కేసు తదుపరి విచారణ వరకు అరెస్ట్ నుంచి మినహాయింపునిస్తూ సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు చర్యలు తీసుకోవాల్సిందిగా కేసులు నమోదయిన రాష్ట్రాలు ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, జమ్మూకాశ్మీర్, అసోంలకు సుప్రీంకోర్ట్ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్ ప్రత్యమ్నాయ న్యాయ సహాయాన్ని ఏవిధంగా పొందుతారనేది ప్రస్తుతం తమ ఆందోళనగా ఉందని కోర్ట్ తెలిపింది. న్యాయ ప్రత్యమ్నాలను అన్వేషించే క్రమంలో



ప్రతివాదులందరికీ నోటీసులు ఇవ్వనున్నట్టు చెప్పింది. ఈ కేసులో వాదనలు ఆగస్టు 10న వింటామని వెల్లడిస్తూ వాయిదా వేసింది. ప్రాణహాని ఉన్నందున అరెస్ట్ నుంచి మినహాయింపు నూపుర్ శర్మ పిటిషన్ దాఖలు చేశారు. ప్రాణహాని కారణంగా న్యాయ సహాయాన్ని పొందడం ఇబ్బందికరంగా మారిందని పిటిషన్‌లో ఆమె పేర్కొన్నారు. మరోవైపు తనపై నమోదయిన కేసులన్నింటినీ ఒక గ్రూపుగా విచారించాలంటూ దాఖలైన పిటిషన్‌ని పునరుద్ధరించాలని ఆమె కోరిన విషయం తెలిసిందే. వెకేషన్ బెంచ్ తనపై చేసిన ప్రతికూల వ్యాఖ్యలను కూడా తొలగించాలని నూపుర్ శర్మ తన పిటిషన్‌లో కోరారు. ఈ క్రమంలో నుపుర్ ను ఇప్పట్లో అరెస్టు చేయవద్దని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.జస్టిస్ సూర్యకాంత్, జేబీ పర్దివాలాతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు నిచ్చింది. ఆగస్టు 10వ తేదీన మళ్లీ నుపుర్ శర్మ పిటిషన్‌పై కోర్టు విచారణ చేపట్టనుంది. దేశవ్యాప్తంగా తనపై నమోదైన తొమ్మిది కేసులను ఒకే కేసుగా మార్చాలని నుపుర్ శర్మ కోర్టును సుప్రీంకోర్టును కోరగా, ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టింది. నుపుర్ శర్మచేసిన కామెంట్స్ వల్ల దేశంలో పలు చోట్లల్లో అల్లర్లు చోటుచేసుకున్నాయి. ఉదయ్‌పూర్‌లో అయితే ఓ వ్యక్తిని ఏకంగా చంపేశారు.

# సిఎం రిలీఫ్ ఫండ్‌కు 2లక్షల సాయం

హైదరాబాద్,జూలై19: సినీహీరో ఉదయ్ శంకర్ తన జన్మదినం సందర్భంగా తెలంగాణలో వరద సహాయ చర్యల నిమిత్తం రూ. 2 లక్షల విరాళాన్ని సీఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్‌ను ఉదయ్ శంకర్ కలిసి చెక్కును అందించారు. అనంతరం ఉదయ్ శంకర్‌కు కేటీఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి, ప్రముఖ నిర్మాత అట్లూరి నారాయణరావు, తాడికొండ సాయికృష్ణ, శివ వీరపనేని పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### జడ్పీటీసీ గట్ల మీనయ్య

**రుద్రంగి జూలై 19 (ప్రజామంటలు):** భారీ వర్షాలతో రానున్న సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,



ప్రతీ శుక్రవారం అందరూ డ్రై డే పాటించాలని జడ్పీటీసీ గట్ల మీనయ్య పేర్కొన్నారు. మంగళవారం రుద్రంగి మండలకేంద్రంలో పలు వీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ గట్ల మినయ్య స్థానికులతో మాట్లాడుతూ.. ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. రోడ్లు, కాలువలను రోజూ శుభ్రం చేయాలని, ఎక్కడా చెత్త కనిపించకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన పెంచుకొని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శంకర్, డాక్టర్ పావని, ఎంపీవో సుధాకర్, సెక్రెటరీ నాగరాజు, ఏపీఎం రాజేశ్వరి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

### కాంగ్రెస్ లో చేరిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి

**ఎల్కతుర్తి జూలై 19 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే



అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా ప్రకటించారు. మంగళవారం రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు మల్లికార్జున ఖర్గే తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాలకు న్యాయం కలుగుతుందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్ మహ్మద్ అలీ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు. ఎల్కతుర్తి లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

## అర్హులైన నిరుపేద దళిత కుటుంబాలకు దళిత బంధు ఇవ్వాలి

**చిగురుమామిడి జూలై 19 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో అర్హులైన నిరుపేద దళిత కుటుంబాలకు దళిత బంధు వర్తింపజేయాలని





కోరడమైనది. బోయిని బాబు మాట్లాడుతూ.... ఆర్థికంగా వెనుకబడిన వారిని చూసి, గుంట భూమి లేని దినసరి కూలీలకు, వికలాంగుల ఉన్న వ్యక్తులకు, దళిత బంధు అమలు చేయాలి. దళిత బంధులో అర్హత గల వ్యక్తులను పారదర్శకంగా చూసి అమలుపరిచే విధంగా చేయాలని డిమాండ్ చేశారు. ఇంత ముందు ఎలాంటి ప్రభుత్వ పథకాలను వినియోగించుకున్న వారికి కాకుండా చూడండి అని కోరారు. దళిత బంధులో అవకతవకలు జరగకుండా చూడాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో బోయిని కొమురయ్య, శేరయ్య, మట్టేల కొమురయ్య, బోయిని విజయ్ కుమార్, సురేష్, హరీష్, మధు, గడిపే సాగర్, బోయిని రాకేష్, రంజిత్, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన మంజులక్క యువసేన సభ్యులు

**హుస్నాబాద్ జూలై 19 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలోని హనుమాన్ నగర్ లో నిరుపేద కుటుంబానికి చెందిన చుక్క భూషయ్య మంగళవారం అనారోగ్యంతో మరణించారన్న విషయం యువసేన సభ్యులు ద్వారా తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు. మంజులక్క సూచనల మేరకు మంజులక్క యువసేన సభ్యులు వెళ్లి భూషయ్య కు



నివాళులు అర్పించారు. అనంతరం ఆర్థికంగా ఇబ్బందిలో ఉన్నారని తెలిసి అంత్యక్రియ ఖర్చులకు రూ. 5000 ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంజులక్క యువసేన సభ్యులు ఏగురి రవీందర్ రెడ్డి, దొడ్ల శ్రీధర్ రెడ్డి, కొర్రి శ్రీనివాస్, మాను సింగ్, కవ్వ శ్రవణ్ రెడ్డి, సోహెల్, రాజు, కాలనీ యువత, తదితరులు పాల్గొన్నారు.

## 6వ రోజుకు చేరుకున్న శ్రీమద్ దేవి భాగవతం

### 'తిగుళ్ల విషు శర్మ' కు పుట్టినరోజు శుభాకాంక్షలు

**జగిత్యాల జూలై 19 (ప్రజామంటలు):** స్థానిక వైశ్య భవన్ లో బ్రహ్మశ్రీ తిగుళ్ల విషు శర్మచే నడుస్తున్న శ్రీమద్దేవీ భాగవతం జ్ఞాన యజ్ఞం మంగళవారం 6వ రోజుకు చేరింది. ఈరోజు అష్ట దశ శక్తి పీటాలు గురించి, మరియు, కపిల భగవానుని చరిత్ర సోదాహరణంగా చెప్పారు. భాగవత ప్రవచనం వింటూ భక్తులు తన్మ యత్వంలో మునిగి పోయారు. భాగవత సప్తాహం గత ఆరు రోజులుగా హృద్యంగా చెబుతున్న బ్రహ్మశ్రీ విషు శర్మ కు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలు జరిపారు. ఈనాటి కార్యక్రమంలో నిర్వాహకులు మార రాజేశం, పల్లెర్ల కిషన్, చిటికెశ్వరపు శ్రీదేవి, గంప రజని, నార్ల రజని, అర్వపెల్లి రాజేందర్ సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, గీతా భవన్ కార్యదర్శి పాంపట్టి రవీందర్ మరియు సౌందర్యలహరి మహిళా మండలి, వాసవి సత్సంగ సభ్యులు, శిరిడి సాయి మందిరం కార్యవర్గ సభ్యులు, గణేష్ సత్సంగ సభ్యులు, గీతాభవన్ ట్రస్టీలు తదితరులు పాల్గొన్నారు.



## అద్భుతమైన మహంకాళి జాతర

- విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- మంత్రి తలసాని

**సికింద్రాబాద్ 19 జూలై (ప్రజామంటలు):** సికింద్రాబాద్ లోని చారిత్రాత్మక మైన శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి అద్భుతమైన జాతర విజయవంతం అయినందుకు,జాతరకు ప్రతి ఒక్కరూ సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్. మంత్రి శ్రీనివాస్ యాదవ్ ఉజ్జయిని మహంకాళి దేవాలయం ప్రాంగణంలో గల సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఈ మేరకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రెస్ మీట్ లో మంత్రితో పాటు మాజీ స్థానిక కార్పొరేటర్ అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్, ఈవో మనోహర్ రెడ్డి, దేవాలయం ట్రస్టు బోర్డు సభ్యులు, మాజీ కార్పొరేటర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆలోచనలు అనుగుణంగా ఆషాఢమాసం మహాంకాళీ జాతర రెండు రోజుల పాటు ఆదివారం బోనాలు, సోమవారం అవివాహిత స్వర్ణలతతో రంగం, అంబారీ ఊరేగింపు, ఫలహారపు బండ్ల ఊరేగింపులు తదితర కార్యక్రమాలు సుమారు ఐదు లక్షల భక్త జనం నీరాజనాలతో వైభవంగా అత్యంత ఘనంగా జరిగిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన ఈ బోనాల పండుగకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్, అధికారులు, నగర పోలీస్ కమిషనర్, జిహెచ్ఎంసి, ఆరోగ్య శాఖతో విద్యుత్ పాటు దక్కన్ మానవ సేవా సమితి, ఆర్య సమాజ్, భారత్ స్కౌట్స్, షీటీమ్స్ తదితర శాఖలు, అధికారులు, సిబ్బంది విరామం లేకుండా జాతర విజయవంతానికి ఎంతో కృషి చేశారని వారందరికీ పేరు పేరున ధన్యవాదాలు కృతజ్ఞతలు అని మంత్రి వివరించారు. అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కూడా జాతరకు విజయవంతానికి కృషి చేశారని వారికి కృతజ్ఞతలు అని మంత్రి తెలిపారు. ఈ నెల 31వ తేదిన జాతర



లో సేవలు అందించిన వారందరికీ సన్మానించడం కూడా జరుగుతుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

## నూతన గృహ ప్రవేశ ఆహ్వానం


**మహమ్మద్ అఖిల్ పాషా నేను 20-07-2022 బుధవారం రోజున నూతన గృహ ప్రవేశం %డ% నా పుత్రిక 41 రోజు వేడుకలు చేయబోతున్నాను. కావున ప్రజామంటలు తెలంగాణ జాతీయ దినపత్రిక యాజమాన్యం మరియు ఎడిటర్లు, నా తోటి పాత్రికేయ మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ తప్పకుండా రాగలరని కోరుతున్నాను.**

ఇట్లు

| | |
|---|---|
| సమయం: సాయంత్రం 6: 00 | ఎం.డి . అఖిల్ పాషా |
| వేడుక వేదిక : నుస్తులపూర్ మస్జీద్ దగ్గర | (మానకొండూర్ నియోజకవర్గ స్టాఫ్) |
| తిమ్మాపూర్ మండలం, కరీంనగర్ జిల్లా | సెల్ నెం: 6305170673. |

## గొర్ల దొడ్డిని తీసెయ్యాలని గొర్ల కాపరి కుటుంబానికి గ్రామపంచాయతీ నోటీసు

**రఘునాథపల్లి జూలై 19 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం అశ్వరావు పల్లి లో గ్రామ పంచాయతీ ముందు ధర్నా గొర్రెల మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) రఘునాథ్ పల్లి మండల అధ్యక్షులు గుండ వెంకటయ్య అధ్యక్షతన జరుగగా జిల్లా కార్యదర్శి సాదం రమేష్ పాల్గొని మాట్లాడుతూ%గా%. సురేష్ అనే గొర్ల కాపరి ఆశ్వరావుపల్లి గ్రామంలో 400 గజాల ఇంటి స్థలం కొనుగోలు చేసే ఆరు నెలల క్రితం గొర్ల కొట్టం నిర్మించుకున్నాడు. దీనితో అదే గ్రామానికి చెందిన రాజమహేశ్వర్ రెడ్డి అనే వ్యక్తి గొర్రెల కొట్టము నుండి దుర్వాసన వస్తుందని గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకోగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ గొర్ల బుచ్చయ్య కు నోటీసులు జారీ చేశాడు. ఇట్టి విషయంపై బాధితుడు కలెక్టరేట్లో ఫిర్యాదు చేయగా ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరుగుతలేదని వాపోయాడు. ఈ విషయంపై నేడు జిఎంపిఎస్ నాయకులు ఆ గ్రామాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గొర్ల కొట్టం ఉన్న స్థలం చుట్టుపక్కల ఎలాంటి దుర్వాసన గాని, చెట్లు చేమలు కానీ , బురదగాని లేకుండా నీట్ గా ఉందని, అందుకు భిన్నంగా గ్రామంలోని కాలనీలలో కాలువలు లేక, బురదమయంతో, గుంతలతో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. బురదమయంగా మారిన నీటిలో నాట్లు వేసి నిరసన తెలిపారు. గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు. అగ్రకులాల పెత్తనంతో కక్ష పూరితంగా కావాలని అక్కడినుండి గొర్లను తీసేయమని స్థానిక సర్పంచ్ ఆదేశంతోనే పంచాయతీ కార్యదర్శులు నోటీసులు జారీ చేశారని సంఘ సభ్యులు ఆరోపించారు. వెంటనే దీనిపై ఉన్నతాధికారులు, కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి వాస్తవాలు తెలుసుకొని గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రెండు రోజు లలోగా స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని, గ్రామ పంచాయతీని ముట్టడిస్తామని హెచ్చరించారు. గొర్రెల కాపర్లకు మద్ధతుగా సిపిఎం పార్టీ జిల్లా కమీటి సభ్యులు పోదల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ.... గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ మరియు కార్యదర్శి గారు గ్రామంలోని సమస్యలు పట్టించుకోకుండ వృత్తిపరంగా గొర్రెలను సాధుకొని బతికే అటువంటి వారిని వారి వ్యక్తిగత పంచాయతీలను గ్రామనికి చెందిన కొంతమంది అగ్రకుల నాయకులు కావాలని గత మూడు నెలల నుండి ఆ కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తూ గ్రామ కార్యదర్శి ని




ఉపయోగించుకుంటూ గొర్రెల కాపరి కుటుంబానికి నోటీసులు ఇవ్వడం గ్రామ సభ లో గొర్రెలు గ్రామంలో ఉండ కూడదని తీర్మానం చేయడం సరైనది కాదు. వెంటనే అట్టి నోటీసులు వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఒక వేల నోటీసులు వెనక్కి తీసుకోకుండా ఉంటే గొర్రెల కాపరులకు అండగా ఉంటు వారి తరుపున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకందారుల ఉమ్మడిజిల్లాల డైరెక్టర్ కావటి యాదగిరి, మండలం కార్యదర్శి గద్ద రాజు, మండల ఉపాధ్యక్షులు బాలవేణి శ్రీనివాస్, రజక వృతిదారుల సంఘం మండల నాయకులు పోదల శ్రీనివాస్, దండిగా కుమార్, గాజుల కనుకయ్య, దండిగా రాములు, మంద బిక్షపతి, తోటకూరి పెద్దపురం, గోదాల కనుకయ్య, మాడల్ ఎల్లయ్య, ప్యారాల ఎల్లయ్య, బండి రాములు, తోటకూరి యాదగిరి, మధ్యబోయన సురేష్, తోటకూరి శేఖర్, గాజుల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో భాగముగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పెంచుతున్న నర్సరీలను పరిశీలించిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, డివిజన్ల కార్పొరేటర్లు చల్ల శారద రవీందర్, బోనాల శ్రీకాంత్ ,హరితహారం ఇంచార్జ్ నరేందర్ రావు, మున్సిపల్ ఏఈలు, డిఈ లు





జగిత్యాల ప్రాంతంలో కొద్ది రోజులుగా కురిసిన వర్షాల కారణంగా ఫిల్టర్ బెడ్ దగ్గర వాటర్ కు కొంత అంతరాయం ఏర్పడగా, ఇప్పుడు సక్రమముగా పని చేస్తున్న పంపింగ్ మోటార్స్, మిషిన్ భగీరథ సప్లై సిస్టం ను ఫిల్టర్ బెడ్ ని పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. పాల్గొన్న నాయకులు అల్లాల ఆనందరావు, బాలే శంకర్, పవన్, కృష్ణ, క్రాంతి, అబ్దుల్లా, అమీర్ ముద్దసిర్, ఫిల్టర్ బెడ్ ఆపరేటర్ వెంకట్ రెడ్డి, తదితరులు



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం చిన్న రామచర్ల గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం మృతి చెందిన రాచకొండ సుగుణమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయంగా వాస్విక్ ఫౌండేషన్ రూ. 3,000, ఆముదల భూపాల్ రెడ్డి 2,000 రూపాయలు అందించారు. పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఖలీల్ బేగం, హాజం, పెద్దిచిట్టి రవీందర్, జోగిరెడ్డి, వంగ యాదిరెడ్డి.

## జనగామ పట్టణం 2వ వార్డు లో హరితహారం

**జనగామ జూలై 19 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని రెండో వార్డులో హరితహారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున పాల్గొని



మాట్లాడుతూ ప్రతి ఇంటికి మొక్కలను పిల్లలను సాకిన మాదిరిగా చూసుకోవాలని, వృక్షో రక్షితి రక్షితః అని అన్నారు. రెండో వార్డు కౌన్సిలర్ అనిత వాంకుడోత్ మాట్లాడుతూ.... పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు కాలుష్యం పెరగకుండా ఆక్సిజన్ అందరికీ అందే విధంగా ప్రతి ఇంటిలో ఆరు మొక్కలు నాటాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఏఈ బిక్షపతి, వార్డు అధ్యక్షులు అంజయ్య, జనరల్ సెక్రటరీ నర్సింలు, యువజన అధ్యక్షులు శైలేష్, బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు సునీల్, ఆర్. పి. జ్యోతి, ఆశా వర్కర్ మనోహర్, మహిళలు పాల్గొన్నారు.

హర్యానా రాష్ట్ర హిస్సార్ నగరంలో జరిగిన అఖిల భారత 11వ మహాసభలో



ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జనగామ జిల్లా సిద్దేంకి గ్రామానికి చెందిన పుప్పాల శ్రీకాంత్. హర్షం వ్యక్తం చేసిన సిఐటియు జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోట్ల శ్రీనివాస్, రాపర్తి రాజు జిల్లా కోశాధికారి జోగు ప్రకాష్, నాయకులు సుంచు విజెందర్.



జనగామ జిల్లా లింగాల ఘనపూర్ కుందారం గ్రామంలో సైబర్ క్రైమ్ నేరాలు, డ్రంకన్ డ్రైవ్ లపై అవగాహన కల్పించిన స్థానిక ఎస్.ఐ. రఘుపతి. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు, యువకులు.

# వరద గ్రామాలను రక్షించడమే లక్ష్యంగా సాగాలి!

వారం రోజులపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా గోదావరితీరం అతలాకులతం అయ్యింది. బాసర నుంచి ధవలేశ్వరం వరకు ఏ ఒక్క గ్రామాన్ని, లంకలను వదలకుండా వరద ముంచె త్తింది. దీంతో గ్రామాలన్నీ నీటమునిగి బురదలో కూరుకు పోయాయి. అలాగే వందలాది గ్రామాల్లో ఇంకా మురికినీటిలోనే మగ్గుతున్నాయి. పిల్లాపాపా, ముసలీ ముతకా అన్న తేడా లేకుండా చలికి వణుకుతూ చస్తున్నారు. వారి ఆలనాపాలనా ఇప్పుడు ముఖ్యం. అక్కడ తక్షణ సహాయక చర్యలే ప్రభుత్వాల ప్రధాన ఎజెండా కావాలి. వారికి భరోసా దక్కాలి. అందువల్ల ముందు ప్రజలను కాపాడుకోవాలి. ఇప్పటికీ తేరుకోలేక పోయిన ప్రజలు ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ప్రాంతాల ప్రజలను ముందుగా బురద నుంచి రక్షించాలి. వారికి మంచినీరు, ఆహారం అందిస్తూ అంటువ్యాధులు సోకకుండా కాపాడాలి. గ్రామాల ను బురదనుంచి బయటపడేయాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికన ఇప్పుడు వారిని ఆదుకునేందుకు రంగంలోకి దిగాలి. అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యరంగాలను అప్రమత్తం చేయాలి. గ్రామాలను ఆదుకునేందుకు పెద్ద ఎత్తున సహాయక చర్యలు అవసరం. అలాగే మందులు, మంచి నీరు, ఆహారం అందుబాటులోకి తీసుకుని రావాలి. ఓ వైపు సహాయక చర్యలు చేపడుతూనే మరోవైపు గ్రామాల పునర్నిర్మాణాలపై దృష్టి సారించాలి. ఇందుకోసం అధికార బృందాలతో పాటు ఆయా పార్టీలు సేవాదళాలు సహాయక చర్యల్లో పాల్గొనాలి. అన్ని పార్టీలు ఇందుకు ముందుకు రావాలి. తమ కార్యకర్తలను సహాయక చర్యల్లో దింపాలి. లక్షల సంఖ్యలో తమకు కార్యకర్తల బలం ఉందని చెప్పుకుంటున్న పార్టీలు ఇప్పుడు వారిని సహాయక చర్యల్లో దింపాలి. బురద రాజకీయాలు మాని, విమర్శలు కట్టిపెట్టి ప్రజలను ఆదుకునే లక్ష్యంతో ముందుకు కదలాలి. తీరప్రాంతాల్లో వరదముంపునకు గురయిన ఆయా జిల్లాల్లోని తాగునీటి వనరులన్నీ వరదనీటితో కలుషితమయ్యాయి. దీంతో ఏజెన్సీతో పాటు, అనేక గ్రామాల్లోని ప్రజానీకం అంటువ్యాధుల బారినపడే ప్రమాదం పొంచి ఉంది. ప్రతీ ఏటా వర్షాకాల సీజన్‌లో నీటి సంబంధిత వ్యాధుల నియంత్రణకు ఎన్ని పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నా డయేరియా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి మహమ్మారులు విజృంభిస్తూనే ఉన్నాయి. తాజాగా భారీ వర్షాలు కురియడంతో వరదలు సంభవించి తాగునీటి వనరులన్నీ కలుషితమైపోయాయి. ఫలితంగా ప్రస్తుతం ఆ నీరు ఉపయోగించేందుకు వీల్లేకుండా మారిపోయింది.

ప్రజలు నీటి సంబంధిత వ్యాధుల భారిన పడే అవకాశమందని నిపుణలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. అటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాల అధికారులు రంగంలోకి దిగి యుద్ధప్రాతిపదికన చర్యలు ప్రారంభించారు. ముఖ్యంగా వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిసారించారు. ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలు అంటు వ్యాధుల బారిన పడకుండా తగిన చర్యలు చేపట్టాలని ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు ఇప్పటికే అదేశించారు. అలాగే మందుల కొరత రాకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశుధ్య నిర్వహణపై ఫోకస్ పెట్టాల్సి ఉంది. అంటు వ్యాధుల ముప్పును నియంత్రించేందుకు వైద్యసిబ్బంది పూర్తిస్థాయిలో రంగంలోకి దిగాలి. ఇప్పటికే పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ నియంత్రణ సాధ్యం కావడం లేదు. కనుమరు గైపోయిందని



భావించిన మలేరియా మళ్లీ విజృంభిస్తున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు గుర్తించారు. వరదల కారణంగా అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు పొంచి ఉన్న నేపథ్యంలో, మలేరియా కూడా దాడిచేసే ప్రమాదం ఉంది. అంటువ్యాధులను కట్టడి కోసం పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య ఆరోగ్యశాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోవాలి. ముఖ్యంగా పారిశుధ్యం నిర్వహణలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. ఈ క్రమంలో గ్రామాల వారీగా పారిశుద్ధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. అలాగే అంటువ్యాదుల నియంత్రణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. ఆయా శాఖల సిబ్బందిని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేయాలి. వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి. వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలను వేగంగా చేపట్టేందుకు గ్రామాల ప్రజాప్రతినిధులతో కలిసి పనిచేయాలి. ప్రభుత్వం నేరుగా ఆయా గ్రామాల్లో సాగుతున్న సహాయక కార్యక్రమాలను పరిశీలిం చాలి. ప్రతి గ్రామంలో సర్పంచ్‌ను బాధ్యుడిగా, వార్డుమెంబర్లను కలుపుకుని ముందుకు సాగాలి. స్థానిక ప్రాజప్రతినిధులకు బాధ్యతలు అప్పగించాలి. ఇప్పటికే వందలాది గ్రామాల ప్రజలు సాయం కోసం ఎదురు చూస్తున్నాయి. జిల్లాల మంత్రలును అక్కడే ఉండేలా చేసి, ఎమ్మెల్యేలను కూడా రంగంలోకి దించాలి. ఆర్భాటాలు లేకుండా, ప్రచారాలకు దూరంగా సేవా కార్యక్రమాలు సాగాలి. ముంపు గ్రామాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉందని ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు నిరూపించుకోవాలి. కేవంల ప్రకటనలు ,సమీక్షలతో క్షేత్రస్థాయి సహాయక చర్యలను విస్మరించరాదు. ఇందుకు అవసరమైన నిధులను అందుబాటులో ఉంచాలి. కలెక్టర్లు కూడా బాధ్యతగా గ్రామాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలి.అలాగే పంటల నష్టాలను కూడా అంచనా వేయాలి. రైతులకు అండగా ఉన్నామన్న భరోసా కల్పించాలి. నష్టపోయిన రైతుల, ప్రజల జాబితాను పారదర్శకంగా రూపొందించి కేంద్రాన్ని సాయం కోరాలి. నివేదికలు పంపి ఒత్తిడి పెంచాలి. ఇందులో అందరూ భాగస్వామ్యం అయితేనే ఇది సాధ్యం అవుతుందని గుర్తించాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# దేవుడు బాబాయ్

ఒక అడవిలో ఒక ఏనుగు చెట్లను విరిచి, ఆకులు తుంచి ఆహారంగా తింటూ అటూ ఇటూ తిరుగుతుండడం రోజు గమనిస్తున్న ఒక తేనెటీగ తనలో తాను "ఇంత పెద్ద శరీరం వుంది. పని పాటా లేకుండా బద్ధకం పెంచుకుని అడవిలోని చెట్లని తినడం తప్ప" అనుకుని, ఏనుగు దగ్గరకు ఎగురుతూ పోయి "ఏనుగు బాబాయ్ .... ఏనుగు బాబాయ్ ... ఎంత సేపు నీవు తినడం తప్ప ఏమి పని చేయవా?" అంది. అందుకు ఏనుగు తేనెటీగ వైపు ఒక్క క్షణం చూసి చాట చెవులు ఊపుతూ, తోకను ఆడిస్తూ ఏమి విననట్లు తన పని తాను చేసుకుంటూ పోతోంది .

తేనెటీగ ఏనుగు బాబాయ్ కి పని పాటా లేకున్నా బద్ధకంతో ఎవ్వరిని పట్టించుకునే అలవాటు లేదన్నమాట అని మనసులో అనుకుని ఏనుగు బాబాయ్ తో ""నీలా నాకు బద్ధకం లేదు. చూడు!! ఎంచక్కా చెట్లు,ఆకులు, పూలు తుంచకుండా తేనెని మాత్రం తీసుకెళ్తాను." అంది.

ఇంతలో అడవిలో నివసించే కోయ జాతి వాళ్ళు వినాయకుడిని పూజించి విగ్రహాన్ని నిమజ్జనం చేయడం కోసం అక్కడ ఉన్న పెద్ద నీటి గుంటకు తీసుకుని రావడాన్ని తేనెటీగ చూసి 'అమ్మో ఏనుగు తల ఉన్న దేవుడు. అందుకే ఈ ఏనుగు బాబాయ్ కి ఇంత గర్వం' అనుకుంటూ ఎగురుతూ పోయి, పెద్ద చెట్టుకు అల్లుకున్న పూల తీగ లోని తేనె తీసుకోవడం కోసం వెళ్లి చెట్టుకు కారిన జిగురులో రెక్కలు తగులుకుని గింజుకుంటూ 'దేవుడా!! రక్షించు.. రక్షించు' అని అరవ సాగింది. అక్కడే ఉన్న ఏనుగు బాబాయ్ ఆ అరుపు విని తేనెటీగకు వచ్చిన ఆపదను వెంటనే గమనించి అక్కడే ఉన్న నీటి గుంటలో నీటిని



తన తొండంతో తీసుకొచ్చి తేనెటీగ ఇరుక్కున్న జిగురుపై మెల్లగా నీటిని చల్లగా జిగురు కరిగి తేనెటీగ బతికి బట్టకట్టింది. తేనెటీగ ఏనుగు బాబాయ్ తో " నీ గురించి ఏమో అనుకున్నా. నిన్ను ఎన్నో మాటలు అన్నా. నీవు పట్టించుకోలేదు. నన్ను క్షమించు. నీవు ఆ వినాయకుడి రూపం లో వున్న దేవుడవు. నీవు నన్ను రక్షించక పోతే నా పని గోవిందా!! ఈ రోజు నుండి నువ్వు నాకు దేవుడు బాబాయ్' అని చెప్పగా, ఏనుగు బాబాయ్, తేనెటీగ మంచి స్నేహితులుగా మెలగసాగారు.

–కంచనపల్లి ద్వారకనాథ్
9985295605

# కడెం ప్రాజెక్టు ఆధునీకరణ ఇక అనివార్యం?

## తృటిలో తప్పిన ఘోర ప్రమాదం!...

గోదావరీ నది ఎగువ ప్రాంతంలో ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా గోదావరి నదికి అనూహ్యంగా వచ్చిన వరదల వల్ల నిర్మల్ జిల్లాలోని కడెం నారాయణ రెడ్డి ప్రాజెక్టు తృటిలో పెను ప్రమాదం బారి నుండి బయట పడింది. అయినా ఇంకా ప్రమాదపుటంచున పయనిస్తునే ఉంది. కడెం ప్రాజెక్టు గరిష్ఠ ఎత్తు 700 అడుగులు కాగా... ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పై నుండి వరద నీరు చేరడంతో ఎడమ కాలువ తెగి వరద నీరుదిగువకు వెళ్లడంతో కడెం ప్రాంతంలోని సుమారు 12 గ్రామాల ప్రజలను రాత్రికి రాత్రి ఇతర సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించక తప్పని స్థితి నెలకొంది. అంతేకాక కడెం ప్రాజెక్టు గేట్ల పైనుండి నీరు ప్రవహించి, ప్రాజెక్టు తెగే ప్రమాదంలో చిక్కుకు పోయింది.

అవిభక్త ఆదిలాబాద్ జిల్లా, ప్రస్తుత విభక్త నిర్మల్ జిల్లాలో గోదావరి నది ఉపనది అయిన కడెం, గోదావరి నదిలో కలిసే ప్రదేశంలో కడెం ప్రాజెక్టు ఉంది. ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం, ప్రయోజనం ఆదిలాబాద్ జిల్లాలోని 25000 హెక్టార్ల వ్యవసాయ భూమికి నీరందించడం. 1944లో నిజాం ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు తయారు చేయగా....1949 నుంచి 1952 మధ్య కాలంలో ప్రాజెక్టును నిర్మితమైంది. కడెం ఆనకట్ట లేదా కడం రిజర్వాయర్ ప్రాజెక్ట్ అవిభక్త ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నది కడెం నదిలో కలిసే ప్రదేశంలో పెద్దూరు గ్రామంలో నిర్మల్ పట్టణం నుండి 40 కి.మీ దూరంలో నిర్మించ బడింది.ఈ ప్రాంతంలో అనేక యాజ్ఞ యాగాలు చేసిన కండవ రుషి పేరున ముందుగా పిలువ బడిన ఈ ప్రాజెక్టు... తరువాత ఈ ప్రాంత నాయకుడు కడెం నారాయణరెడ్డి జ్ఞాపకార్థం కడెం నారాయణ రెడ్డి ప్రాజెక్ట్ గా అధికారికంగా నామాంకిత అయింది.

ఆదిలాబాద్ జిల్లా బోర్డ్ సమీపంలోని పొచ్చెర, ఇచ్చోడ వద్ద ఉన్న కుంటాల జలపాతం వరద నీరు ప్రాజెక్టులోకి చేరడంతోనే మొదలవుతోంది. కడెం ప్రాజెక్టు మొదట 5.5 –టీఎంసీల సామర్థ్యంతో కొన్ని గేట్లు 2.50లక్షల క్యూసెక్కుల డిశ్చార్జి కెపాటిసితో నిర్మించారు. ఇది ఎడమ, కుడి కాలువల ద్వారా అనేక మండలాలకు నీరును అందిస్తుంది. ఎడమ కాలువ ద్వారా పెద్ద బెల్లాల్, చిన్న బెల్లాల్, చిట్యాల్, కొండుకూర్, కన్నాపూర్, మోరిగూడెం, పాత కొండుకూర్, ఉప్పరగూడెం, చిన్నా శిబిరం, పెర్కపల్లి, కడెం మండలాలకు చెందిన గ్రామాలకు నీరు ప్రవహిస్తుంది. కుడి కాలువ ద్వారా జన్నారం, దండేపల్లి, తాళ్లపల్లి, మ్యాదార్ పేట్, లక్సెట్టిపేట మండలాలకు చెందిన గ్రామాలకు నీరు ప్రవహిస్తుంది.1984లో శ్రీరాంసాగర్ నార్తు కెనల్ సరస్వతీ కాలువ నుండి కడెం ప్రాజెక్టుకు లింకు చేశారు. దీంతో మొత్తం 68వేల ఎకరాల ఆయకట్టుకు కడెం ప్రాజెక్టు నుండి నీరు అందుతుంది. కడెం ప్రాజెక్టు దిగువన ఐదారు కిలోమీటర్ల దూరంలో కడెం నది గోదావరిలో కలుస్తుంది. అలా ప్రస్తుతం ఈ డ్యామ్ 68000 హెక్టార్ల వ్యవసాయానికి సాగునీటి అవసరాలను తీరుస్తుంది.

1958 ఆగస్టు 30, 31న వచ్చిన వరదకు ప్రాజెక్టు కొట్టుకుపోయింది. 5.19 లక్షల




క్యూసెక్కుల వరద వచ్చి ఉంటుందని అప్పటి అధికారులు అంచనా వేశారు. అంటే ప్రాజెక్టుకు డిశ్చార్జి కెపాసిటి కన్నా రెండింతల వరద ఎక్కువగా వచ్చింది. ఈ డ్యాంను కాపాడటం కోసం అప్పటి ఏఈ చంద్రశేఖర్ డ్యామ్ను బ్రీచ్ సెక్షన్ వద్ద డిటోనేటర్తో పేల్చి కట్టను తెంపాలని విఫల ప్రయత్నం చేశారు.

తర్వాత ప్రాజెక్టు ఎత్తును 1.20 మీటర్ల పాతవి, కొత్తవి కలిపి 18 గేట్ల 3.28 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జ్ కెపాసిటీతో ప్రాజెక్టును 1959 నాటికి పునర్నిర్మాణం చేశారు. మళ్ళీ 1995లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వరద తాకిడికి కడెం ప్రాజెక్టు రెండు గేట్లు కొట్టుకు పోయాయి. పొచ్చెర, కుంటాల, బజార్ హత్నూర్ ప్రాంతాల్లో గుట్టల పైనుండి వచ్చే వరద నీరు చేరుతుండటం, ఇసుక మేటలు వేస్తున్న కారణంగా ఏటా మామూలు రుతుపవన వర్షాలకే ప్రాజెక్టు నిండు కుండగా మారుతున్నది.

ఇక ప్రస్తుతం...కడెం ప్రాజెక్టు గరిష్ఠ ఎత్తు 700 అడుగులు కాగా... ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పై నుండి వరద నీరు చేరడం, ఎడమ కాలువ తెగడం వల్ల సుమారు 12 గ్రామాల ప్రజలను హుటాహుటిన సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి వచ్చింది. ప్రాజెక్టుకు 18 గేట్లు ఉండగా, 17 గేట్లు మాత్రమే తెరుచుకున్నాయి. సాంకేతిక లోపంతో 18వ గేటు తెరుచుకోలేదు. ఐదు లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరితే, మూడు లక్షల క్యూసెక్కుల నీటిని వదలగలిగిన స్థితిలో ముప్పు పొంచి ఉంది.

గతంలో గరిష్ఠగా 2.90 లక్షల క్యూసెక్కుల వరద రాగా, ఈసారి ఒకేసారి 5 లక్షల క్యూసెక్కుల పైన వచ్చిన కారణంగా... అధికమైన నీరు గేట్ల పైనుండి పారిన నేపథ్యంలో అధికారులు చేతులెత్తక తప్పని పరిస్థితి ఏర్పడింది. ప్రాజెక్టు ఎడమ కాలువకు గండి పడటంతో భారీగా వరద నీరు బయటకు వెళ్ళిపోయి, ఊపిరి పీల్చుకునేలా చేసింది. అయితే గేట్లలో చెట్లు, కొమ్మలు, చెత్తా చెదారం ఇరుక్కుపోయి మూసి వేయలేని స్థితి తయారైంది. ప్రాజెక్టులోని 18 గేట్లలో 1, 2 నెంబరు గేట్ల కౌంటర్ వెయిట్ కొట్టుకుపోగా 12వ నెంబరు గేటు తెరుచుకోలేదు. నాలుగో నెంబరు గేటు పగుళ్లు తేలింది. ఫలితంగా ప్రాజెక్టు లోని నీరు గేట్ల ద్వారా వెళ్ళి పోయి డెడ్ స్టోరేజీకి చేరుకుంటున్నది. జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిం చిన ప్రాజెక్టు గేట్ల పరిస్థితిని పరిశీలించి తగు చర్యలు చేపట్టేం దుకు సోమవారం ప్రత్యేక నిపుణుల బృందం వచ్చి వెళ్ళింది.

ఇలాంటి స్థితిలో కడెం ప్రాజెక్టు ఆధునీకరణ అనివార్యంగా మారింది. మళ్లీ భారీ వరదలు వచ్చినప్పుడు తట్టుకునే విధంగా రీ డిజైనింగ్ చేయాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. భారీ వరద నీరు తట్టుకునేలా, వరద తాకిడి నుండి కడెం ప్రాజెక్టును కాపాడుకునేలా శాశ్వత పరిష్కారం కోసం కనీస డిశ్చార్జి కెపాసిటీని 5 లక్షల క్యూసెక్కులకు పెంచేవిధంగా తక్షణ చర్యలు తీసుకోక తప్పని స్థితి నెలకొంది.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# అన్నదాతలను ఆదుకునేందుకు ముందుకు రావాలి

## తక్షణం పంట నష్టాన్ని అంచనా వేసి సాయం అందించాలి

## కొత్త పంటలు వేసుకునేలా పెట్టుబడులు సమకూర్చాలి

హైదరాబాద్,జూలై19 : జిల్లాల్లో వర్షాలకు దెబ్బతిన్న పంటల స్థానంలో రైతులు కొత్త పంటలను వేసేందుకు ప్రత్యామ్నాయ ప్రణాళికను వ్యవసాయశాఖ సిద్ధం చేస్తోంది. పంటలు దెబ్బతిన్న గ్రామాల పరిధిలో రైతులకు అవగాహన కల్పించి మళ్లీ పంటలను వేయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.
భారీ వర్షాలతో వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగినా ఇప్పటికీ పరిహారంపై ప్రకటన లేదు.. ఇన్‌పుట్ సబ్సిడీపై జీవో లేదు. పాత జీవో సమయం ముగియడంతో ప్రస్తుతం పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందే పరిస్థితి కనిపించడం లేదు. వర్షాలకు దెబ్బ తిన్న పంటల కోసం ఇన్‌పుట్ సబ్సిడీని అందించేందుకు ఇప్పటి వరకు ఎలాంటి జీవోను విడుదల చేయలేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పాత జీవో ప్రకారం వర్షాలకు పంటలు దెబ్బతింటే హెక్టారుకు 13,500 రూపాయలను ప్రభుత్వం అందజేసేది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రైతులకు ఈ నిధులను కేటాయిస్తారు. జిల్లాల వారీగా పంట నష్టం అంచనావేసి రైతుల ఖాతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీని జమ చేస్తారు. అయితే జీవో మనుగడలో లేనందున ఈ దఫా వర్షాలకు దెబ్బతిన్న రైతులకు సహాయం అందించడం కష్టమేనని తెలుస్తోంది. ఆయా జిల్లాల్లో పంటల సాగుకోసం లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన కొద్దిరోజులకే వర్షాల వల్ల పంటలు నేలపాలు కావడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మిగిలిన పంటలు కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం జాతీయ విపత్తు కింద ఇచ్చిన జీవో గడువు ముగిసి రెండేళ్ల గడిసింది. ఇప్పటి వరకు కొత్త జీవోను విడుదల చేయలేదు. వారం రోజుల పాటు కురిసిన వర్షాలకు పంటలు బాగా దెబ్బతిన్నాయి. వర్షాలు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడటం వల్ల లక్షల ఎకరాల వరకు పంట దెబ్బతింది. వ్యవసాయశాఖ అధికారులు గ్రామాల వారీగా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నారు. ప్రభుత్వానికి ప్రాథమిక అంచనాలతో కూడిన నివేదికను పంపుతున్నారు. ఈ వర్షాలకు వరి బాగా దెబ్బతింది. వరి, నారుమళ్లతో పాటుగా పత్తి, సోయా తదితర పంటలు దెబ్బతిన్నాయి. నాటువేసిన వారం రోజులలోపే భారీ వర్షాలు పడి పంట చేన్లలో నీళ్లు నిల్వడంతో ఈ పంట దెబ్బతింది. మొక్క జొన్న, పత్తి పంటలు వేల ఎకరాల వరకు దెబ్బ తింది. పంటలకు వేలాది రూపాయలు పంటలకు పెట్టుబడి పెట్టిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు. భారీగా పంటలు దెబ్బతినడంతో వ్యవ సాయశాఖ అధికారులు రైతులకు తక్కువ రోజులలో పండే పంటలపై అవగాహన కల్పించేందుకు సిద్ధమవుతున్నారు. వాటికి సంబంధించిన విత్తనాలను సూచిస్తూ నేరుగా సాగుచేయాలని కోరుతున్నారు. నారుమళ్లు వేసి నాటు వేయాలని కోరుతున్నారు. ఆగస్టు చివరి వరకు అవకాశం ఉన్నందున సమయం మించిపోలేదని వివరించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా విత్తనాలను అందుబాటులో ఉంచడంతో పాటు సొసైటీల ద్వారా సరఫరా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. బీపీటీ, ఆర్‌ఎన్‌ఆర్, ఎంటీయూ విత్తనాలను అందుబాటులో ఉంచారు. రైతులు సమస్యలు ఎదుర్కోకుండా విత్తనాలు వెదజల్లే పద్ధతిలో సాగుచేయాలని కోరుతున్నారు. ఈ విధానంలో వరి వేయడం వల్ల పెట్టుబడి తగ్గడంతో పాటు దిగుబడి వస్తోందని వివరించే ప్రయత్నం చేస్తున్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలు కాపాడుకునేందుకు ఎరువుల వినియోగం పెంచడంతో 20 వేల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులో ఉంచారు. సొసైటీలు, డీలర్ల ద్వారా అధికారులు సరఫరా చేస్తున్నారు.ఈ క్రమంలో పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి. పరిహారం అందించి పంటలు వేసుకునేందుకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు అందించాలి. ఇప్పటికే నకిలీ విత్తనాలు నట్టేట ముంచగా.. మొలకెత్తిన పంటలను చీడపీడల నుంచి కాపాడుకోగా భారీ వర్షాలు ముంచెత్తాయి. గత వారం రోజులుగా కురిసిన ముసురు అన్నదాతలకు నష్టం తెచ్చి పెట్టింది. ఎడతెరపి లేకుండా ముసురు కమ్మేయడంతో వరితో పాటు ఆరుతడి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పత్తి, సోయా, పెసర, మినుము, కంది లాంటి పంటలు ఇప్పుడిప్పుడే మొలకెత్తుతున్న సమయంలో ముసురు పంటతో చేనులోకి వరద భారీగా వచ్చి చేరడంతో పాటు ఆ పంటలు కాస్తా నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలను ఎలా కాపాడుకునేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలతో చేనుల్లోకి వరద వచ్చి చేరి పంటలు మునుగగా చేను చెరువుల మారిపోతుంది. పలు మండలాల్లో వర్షాలకు సుమారు వేల ఎకరాలకు పైగా వివిధ పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. వరితో పాటు ఆరుతడి పంటలను అన్నదాతలు విస్తారంగా సాగు చేస్తుంటారు. ఓ వైపు భారీ వర్షాలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తుండగా మరోవైపు ఈ ముసురు ఆరుతడి పంటల రైతులకు మాత్రం నష్టం చేకూర్చడంతో ఆందోళన చెందుతున్నారు.

# నకిలీ విత్తనాలకు తోడయిన వర్షాలు

నిజామాబాద్,జూలై19 : సీజన్ మొదట్లోనే నకిలీ విత్తనాలు అన్నదాతలను నట్టేట ముంచగా, భారీ వర్షాలకు మొలకెత్తిన పంటలను సైతం ముంచెత్తాయి. ముసురుతో దెబ్బతిన్న ఆరుతడి పంటలు దెబ్బ తిన్నాయి. జిల్లాలో గత వారం రోజుల నుంచి ఎడతెరపి లేకుండా ముసురు కమ్మేసిన కారణంగా జిల్లా అంతటా విస్తారంగానే వర్షాలు కురిసాయి.జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో సుమారు రెండున్నర లక్షల ఎకరాలకు పైగా పత్తి, సోయా, మొక్కజొన్న, మినుము, పెసర, కంది లాంటి ఆరుతడి పంటలను రైతులు విస్తారంగా సాగు చేశారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు ఆరుతడి పంటల చేనుల్లో భారీగా వరద నీరు నిలిచిపోతుంది. ఇప్పుడిప్పుడే మొలకెత్తుతున్న ఆరుతడి పంటలు నీట మునగడంతో నష్టం నెలకొననుంది.
రెండు లక్షల ఎకరాలల్లో వరిపంట సాగవుతుండగా మిగతా రెండున్నర లక్షల ఎకరాలల్లో పత్తి, సోయా, మొక్కజొన్న, పప్పుదినుసు పంటలు సాగవుతున్నాయంటే ఆరుతడి పంటలను రైతులు ఏ స్థాయిలో వేస్తుంటారో అర్థమవుతుంది. జిల్లాలో సుమారు 20వేల ఎకరాలల్లో సోయా మొలకెత్తలేదని రైతులు చెబుతున్నారు. ఇక ప్రైవేట్ కంపెనీలు మార్కెట్‌లో సరఫరా చేసే పత్తి విత్తనాల సంగతి చెప్పనవసరం లేదు. వేల రూపాయలు ఖర్చు చేసి పత్తి విత్తనాలు కొనుగోలు చేయగా వాటిని విత్తేందుకు, సాగు చేసేందుకు రైతులు తీవ్రంగా ఖర్చు చేస్తుంటారు. అవి సైతం మొలకెత్తక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 3,10,340 ఎకరాలల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఇందులో అత్యధికంగా వరి 1.50లక్షల ఎకరాలల్లో సాగయింది. మొక్కజొన్న 59వేల ఎకరాలల్లో, సోయాబిన్ 67వేలు, పత్తి 24వేలు, కందులు 17వేలు, మినుములు 5,500, పెసర్లు 8,700, చెరుకు 4,600 ఎకరాలల్లో పంటలు సాగయ్యాయి.మొదట్లో నట్టేట ముంచిన నకిలీ విత్తనాలుజిల్లాలో అన్నదాతలు ఆరుతడి పంటలైన పత్తి, సోయా, మొక్కజొన్న, కందులు, మినుములు, పెసర పంటలను విస్తారంగా సాగు చేస్తుంటారు. నీటి వనరులు తక్కువగా ఉండడంతో వర్షాలపై ఆధారపడి ప్రతీఏటా ఈ పంటలను లక్షల ఎకరాలల్లోనే వేస్తుంటారు. ప్రధానంగా మద్నూర్, జుక్కల్, పిట్లం, బిచ్కుంద, గాంధారి, సదాశివనగర్, తాడ్వాయి, రాజంపేట, నస్రుల్లాబాద్ తదితర మండలాల్లో ఈ పంటలు ఎక్కువగా సాగవుతుంటాయి. ఈ ఏడాది నకిలీ విత్తనాలైన సోయా, పత్తి రైతులను నట్టేట ముంచాయి. ఈ సారి ప్రభుత్వం సోయా విత్తనాలు సరఫరా చేయకపోవడంతో రైతులు పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి కొనుగోలు చేయడంతో నాణ్యత లేకపోవడం వల్ల ఆ విత్తనాలు కాస్తా మొలకెత్తలేదు. ఇలా బిచ్కుంద, పిట్లం, జుక్కల్, మద్నూర్, గాంధారి, సదాశివనగర్, తాడ్వాయి, రాజంపేట మండలాల్లో భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతుండగా చెరువులు అలుగు పోస్తున్నాయి. ఈ వరద స్థానికంగా ఉన్న పంట పొలాలు, చేన్లలోకి చేరుతుండడం, వర్షపు నీరు నిలుస్తుండడంతో ఆరుతడి పంటలు నీట మునిగిపోయాయి.

# కేంద్రంలో 3 లక్షల ఉద్యోగాల ఖాళీలు

మొదటిపేజీ తరువాయి..

బిజెపి ప్రభుత్వం అన్నారు హరీష్ రావు. 3 లక్షల ఉద్యోగాలు కేంద్రంలో ఖాళీలు ఉంటే .ఒక్క ఉద్యోగం నింపడం లేదు. కేంద్రం లోని ఖాళీలు భర్తీ చేస్తే 30 వేల ఉద్యోగాలకు తెలంగాణ విద్యార్థులు ఎంపిక అవుతారు కదా.అగ్నిపథ్ పేరుతో ఆర్మీ లో కాంట్రాక్ట్ ఉద్యోగాలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. తుమ్మితే ఊడిపోయే ఉద్యోగాలు అగ్నిపథ్ ఉద్యోగాలు. యువత ఆశల మీద నీళ్ళు చల్లుతున్నారు. యువతను నడి సముద్రంలో వదిలేస్తున్నారు. దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు. బీజేపీ ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేస్తోందన్నారు హరీష్ రావు. పటాన్ చెరు పట్టణ కేంద్రంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో పోలీస్ ఉచిత శిక్షణ తరగతుల ముగింపు సభలో మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు బీజేపీ నేతలపై మండిపడ్డారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శరత్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, టీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. మన హక్కు అయినా కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలు మంజూరు చేయడం లేదు. రాష్ట్ర యువత ఆలోచించాలి..ఎవరికి మేలు చేశారో బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలి. మతం కులం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతున్నారు.ఉద్యోగాల భర్తీ కోసం బండి సంజయ్ కేంద్రంతో మాట్లాడాలన్నారు. ఏం మొహం పెట్టుకుని పల్లె గోస కార్యక్రమం చేపడుతున్నారని హరీష్ రావు ప్రశ్నించారు. తెలంగాణలో పర్యటించినప్పుడు ఉచితాలు ఇవ్వొద్దని మోదీ అన్నారని, మరి మీరు మాత్రం అదాని, అంబానీల కోసం పని చేయొచ్చా? అంటూ ప్రశ్నించారు. పేదలు ఏం పాపం చేశారని నిలదీసిన ఆయన.. వారికి ఉచితాలు ఎందుకు ఇవ్వకూడదని, మీరు పెద్దలకు ఎందుకు ఇస్తున్నారని అడిగారు. భారీ వర్షాల కారణంగా వరదలు వస్తే.. సీఎం కేసీఆర్ ఒక్కరే ఈ పరిస్థితిని పరిష్కరించారని, కాంగ్రెస్ %--% బీజేపోల్లు హైదరాబాద్‌లోనే ఉండి ఏమీ చేయలేకపోయారన్నారు. కడెం ప్రాజెక్టుకు చరిత్రలో లేనంత వరద వచ్చినా, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చుసుకున్నామన్నారు. ప్రతిపక్షాలు కేవలం బురద రాజకీయాలు చేస్తున్నాయని, తెలంగాణకు కేంద్రం అన్యాయం చేస్తోందని, వరద సహాయం కూడా చేయలేదని విమర్శించారు. సహాయం చేయకుండా తిడితే, ప్రజలు మిమ్మల్ని క్షమించరన్నారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని చెప్పిన మంత్రి హరీష్.. సాయం పొందిన చేతులు దీవెనలు అందిస్తాయని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే.. బాయిల దగ్గర కూడా మీటర్లు పెడతారని, పెన్షన్లు తగ్గిస్తారని, కళ్యాణ లక్ష్మీ కూడా ఇవ్వరని హరీష్ పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ.. పేదల కడుపు కొట్టి, గద్దలకు పంచుతుందని దుయ్యబట్టారు. టీఆర్ఎస్ చట్ట సభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఇస్తోందని, కేంద్రం మాత్రం మహిళలకు ప్రాధాన్యమిస్తామంటూ 8 ఏళ్ల నుంచి నాన్చుతూనే వస్తోందని కడిగిపారేశారు. బేటీ బచావో బేటీ పడావో అని గొప్ప మాటలు చెప్పుకోవడానికే బీజేపీకి సరిపోయిందని కౌంటర్లు వేశారు. డబుల్ ఇంజన్ అని బీజేపీ మొత్తుకుంటోందని మండిపడ్డారు. ఇదే సమయంలో సంగారెడ్డిలో రూ. 50 కోట్లలో గల్లీల్లోనూ రోడ్లు వేస్తామని, వచ్చే ఆగస్టు నాటికి రోడ్లు సహా డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని తాను కలెక్టర్‌కి ఆదేశాలిచ్చానని హరీష్ రావు చెప్పారు. మంచి నీళ్ళ కోసం సీఎం కేసీఆర్ రూ. 15 కోట్లు ఇచ్చారని, ప్రతి ఇంటికి నీళ్లు ఇస్తున్నాం, ఆరునెలల్లో స్వచ్ఛ సంగారెడ్డిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే సంగారెడ్డిలో రూ. 500 కోట్లతో మెడికల్ కాలేజ్ కట్టుకున్నామని, రాబోయే రోజుల్లో 600 పడకలతో హాస్పిటల్ కూడా కడుతామని అన్నారు. సంగారెడ్డిలో బస్తీ దవాఖాన కూడా ఉందని తెలిపారు. నార్మల్ డెలివరీనే అందరూ కృషి చేయాలని, అలా చేస్తే తల్లితో పాటు బిడ్డకి మంచిదని హరీష్ చెప్పారు. పైసలుంటే ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లండని, పేదలు మాత్రం ప్రభుత్వ ఆసుపత్రికే రావాలని ఆయన పిలుపునిచ్చారు. సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయి, 100 మంది డాక్టర్లు పనిచేస్తున్నారు, అనవసరంగా డబ్బులు వేస్ట్ చేసుకోకండని సూచించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే టీఆర్ఎస్ కాకపోయినా, పనులన్నీ పూర్తి చేస్తామని భరోసానిచ్చారు. ఇప్పటికే 40 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం, కొత్తగా 12 లక్షల మందికి పెన్షన్లు ఇస్తాం, ఇల్లు లేని వారికి త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హరీష్ రావు వెల్లడించారు.

## పటాన్ చెరులో 200 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

**185 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

హైదరాబాద్,జూలై19: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్య రంగంలో కీలక మార్పులు తీసుకువస్తున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆస్పత్రులను మెరుగు పర్చారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేసుకోలేని వారికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. హైదరాబాద్ పరిసర ప్రాంతంలోని ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ తెలిపింది. త్వరలో పటాన్ చెరులో 200 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అందుబాటులోకి రానుంది. ఇందుకోసం ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఆస్పత్రి నిర్మాణానికి రు.185 కోట్లు మంజూరు చేసింది ప్రభుత్వం. ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన జరగనుంది. ఈ ఆస్పత్రిని కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.

### ఐదేళ్లుగా విపత్తుల్లో

# కేంద్ర సాయం శూన్యం

మొదటిపేజీ తరువాయి..

ఆరోపిస్తూ ఉంటారు. అయితే దేశంలో అందరి కన్నా ఎక్కువగా సాయం చేశామని బీజేపీ నేతలు విమర్శిస్తూ ఉంటారు. తాజాగా గోదావరి వరదల విషయంలోనూ కేంద్ర సాయం మరోసారి హైలెట్ అవుతోంది. తెలంగాణకు కేంద్రం పైసా సాయం చేయలేదని టీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. పోటీగా బీజేపీ నేతలు కూడా సాయం చేశామని చెబుతున్నారు.

బీజేపీ నేతల వాదనలకు కౌంటర్‌గా టీఆర్ఎస్ నేత క్రిషాంక్... గత ఐదేళ్లుగా రాష్ట్రాలకు కేంద్రం చేసిన విపత్తు సాయం లెక్కలను ట్వీట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తు సహాయనిధి ఎన్డీఆర్ఎఫ్ ఖాతా కింద .. విపత్తుల్ని ఎదుర్కొన్న రాష్ట్రాలకు సాయం చేస్తూ ఉంటుంది. ఐదేళ్లుగా ఈ నిధి కింద ఏయే రాష్ట్రాలకు ఎంత సాయం చేశారన్న దానిపై పూర్తి వివరాలను టీఆర్ఎస్ నేతలు సేకరించారు. ఆ జాబితాను సోషల్ మీడియాలో పెట్టారు. ఇందులో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇచ్చినట్లుగా లేదు.

చత్తీస్ గఢ్, గోవా, జమ్మూకశ్మీర్, మిజోరం, పంజాబ్, తెలంగాణ , ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా సాయం చేయంలేదు. అయితే ఆయా రాష్ట్రాల్లో విపత్తులేమీ రాలేదా అంటే మిగతా రాష్ట్రాల సంగతేమో కానీ.. తెలంగాణలో మాత్రం ప్రతీ ఏడాది విపత్తులు వస్తున్నాయని టీఆర్ఎస్ నేతలు గుర్తు చేస్తున్నారు.

2020లో హైదరాబాద్‌లో వరదలు వచ్చి భారీగా నష్టం జరిగింది. గ్రేటర్ ఎన్నికలకు ముందు వచ్చిన ఈ వరదల్లో హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున సాయం కేంద్రం నుంచి తీసుకు వస్తామని బీజేపీ నేతలు ప్రకటించారు. బీజేపీ జాతీయ నేతలు కూడా వచ్చారు. అయితే ఆ విపత్తులోనూ కేంద్రం నుంచి పైసా సాయం రాలేదని టీఆర్ఎస్ నేత క్రిషాంక్ స్పష్టం చేశారు. టీఆర్ఎస్ బయట పెట్టిన ఎన్డీఆర్ఎఫ్ లెక్కలపై బీజేపీ ఇంకా స్పందించాల్సి ఉంది. ప్రస్తుతం గోదావరి వరద బాధితులకు కేంద్ర సాయం కోసం ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ సంప్రదిస్తున్నారు. హోంమంత్రితో భేటీ తర్వాత రాష్ట్రానికి ఓ ప్రత్యేక టీమ్‌ను పంపాలని అమిత్ షా నిర్ణయించినట్లుగా బండి సంజయ్ పత్రకటించారు. అనంతరం రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు ప్రజెంటేషన్ ఇవ్వగా.. దీన్ని టీఆర్ఎస్ తీవ్రంగా తప్పుపట్టింది. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు కే కేశవరావు, లోక్ సభాపక్ష నేత నామా నాగేశ్వరరావు మండిపడ్డారు. కేంద్రం అప్పులపై టీఆర్ఎస్ పార్టీ నిలదీసింది. తలసరి ఆదాయంలో దేశంలోనే రెండోస్థానంలో తెలంగాణ ఉందని సమావేశంలో టీఆర్ఎస్ నేతలు తెలిపారు. కేవలం ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల అప్పులు గురించే మాట్లాడడం వెనుక రాజకీయ దురుద్దేశాలున్నాయని మండిపడ్డారు. టీఆర్ఎస్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ వైఖరిని విపక్షాలు తీవ్రంగా ఖండించారు. సందర్భం లేకుండా రాష్ట్రాల అప్పుల ప్రజెంటేషన్ ఏంటీ? అంటూ నిలదీశారు. తెలంగాణ అప్పులు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఎఫ్ఆర్‌బీఎం 3.5శాతం పరిధిలోనే ఉన్నాయన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం అప్పులు ఏకంగా 6.2శాతం దాటాయని మండిపడ్డారు. అప్పులు తీసుకున్నా.. చెల్లించడంలో తెలంగాణ ఏమైనా నిర్లక్ష్యం చేసిందా? అని ఎంపీ కేశవరావు నిలదీశారు. కేంద్రం చేసిన అప్పులకు సమాధానం ఎవరిస్తారని ప్రశ్నించారు. దేశ ఆర్థిక పరిస్థితిపై చర్చ జరగాలని ఆయన ఈ సందర్భంగా ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర సర్కార్ నిర్లక్ష్య వైఖరిపై ఐటీశాఖ మంత్రి కేటీఆర్ మరోసారి విరుచుకుపడ్డారు. భారీ వరదల కారణంతో రాష్ట్ర వ్యాప్తంగా జనాలు అతలాకుతలం అవుతుంటే 2018 నుంచి ఎన్‌డీఆర్ఎఫ్ ఇంద ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని కేంద్రంపై మండిపడ్డారు. ప్రధాని మోడీ గారూ.. సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్.. కో-ఆపరేటివ్ ఫెడరలిజం అంటే అర్థం ఇదేనా.? అని కేటీఆర్ ప్రశ్నించారు. 2020లో హైదరాబాద్‌లో సంభవించిన వరదలకు కానీ,ఈ ఏడాదిలో గోవవరి వరదలకు సాయం ఎందుకు అందించలేదని ప్రశ్నించారు. ఈ మేరకు దేశ వ్యాప్తంగా 2018 నుంచి 2022 జూలై 12 వరకు ఎన్‌డీఆర్ఎఫ్ అందించిన సాయం వివరాలతో కేంద్రం విడుదల చేసిన జాబితాను మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.

### భద్రాచలం రైతులకు

# తీరని నష్టం

మొదటిపేజీ తరువాయి..

ఉన్నాయి. ఈ వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవు. పూర్వస్థితికి రావడానికి ఎన్నోనెలలు పడుతుంది. మరోవైపు భద్రాచలం వద్ద క్రమంగా తగ్గుతూ వచ్చిన గోదావరి నీటిమట్టం సోమవారం మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు 56.1అడుగుల వద్ద నిలకడగా ఉంది. ఎగువన ఇంద్రావతి పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో ఆ ప్రభావంతో పేరూరు వద్ద నీటిమట్టం స్వల్పంగా పెరుగుతూ వచ్చింది. దీంతో భద్రాచలం వద్ద రాత్రి 11గంటలకు 56.3అడుగులకు చేరింది. ఈ నీటిమట్టం వద్ద 15,96,899 క్యూసెక్కుల ప్రవాహం దిగువకు వెళుతోంది. సోమవారం రాత్రి నుంచి ఎగువనుంచి వరద ప్రవా హం పెరిగే అవకాశం ఉండడంతో మరోసారి భద్రాచలం వద్ద నీటిమట్టం స్వల్పంగా పెరిగే అవకాశం ఉన్నట్లు కేంద్ర జల సంఘం అధి కారులు అంచనా వేస్తున్నారు. రోడ్లు, ఇళ్లు బురదమయంగా మారడం తో.. వరద తగ్గిందన్న సంతోషం కన్నా.. తమ బతుకులు ఎప్పుడు బాగుపడతాయోనన్న బాధే వారిలో కనిపిస్తోంది. ఐదురోజులుగా నిలిచిన వరదతో పలు గ్రామాల్లో పూరిళ్లు, గడ్డి ఇళ్లు పూర్తిగా నేలమట్టం కాగా పెంకుటిళ్లు, భవనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వరద ముంపు తగ్గిన చోట బాధితులు పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు చేరుకుని ఇళ్లను బాగుచేసుకుం టున్నారు. గోదావరి పరివాహక రైతులను నిలువునా ముంచింది. ఈ వానాకాలం సీజన్‌లో వరి, పత్తి, మిర్చి సాగు చేద్దామనుకుని తొలకరి వర్షాలతో చెలక బాట పట్టిన రైతులు ఆశలన్నీ అడియాలయ్యాయి. గోదావరి నది కనీవిని ఎరుగని రీతిలో ఉగ్రరూపం దాల్చి పరివాహక ప్రాంత రైతుల ఆశలపై వరద పారించింది. పొలాలను దమ్ము చేసి నాట్లు వేద్దా మను కునే సమయంలో వచ్చిన గోదావరి వరదలు నిలువునా ముంచేశాయి. వరినారు మళ్లన్నీ నాలుగు రోజుల పాటు గోదావరి వరదల్లో మునిగి పోయాయి గోదావరి తగ్గడంతో పొలాల్లోని నారుమళ్లన్నీ మురిగిపోయి దర్శన మిచ్చాయి. దీంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆగస్టు నెలలో సహజంగా గోదావరి ప్రవాహం పంటను ముంచెత్తేదని, ఈ సారి జూలై నెలలోనే ఇంత పెద్ద ఎత్తున వరదలు రావడం ఊహించలేదన్నారు వరి, మిరప నారు మళ్లు, పత్తి మొక్కలు, కూరగాయ మొక్కలు నామరూపాల్లేకుండా పోయాయన్నారు. తిరిగి సాగును ఆరంభిస్తే వచ్చేనెలలో వరదలు వస్తే పరిస్థితి ఏంటని అంటున్నారు. మరోవైపు పారిశుధ్య కార్మికులు రోడ్లపై పేరుకుపోయిన చెత్త, బురదను తొలగించే పనులు చేస్తున్నారు. అయితే బురద, నిమ్ము కారణంగా న్యుమోనియా, ఇతర అంటు వ్యాధులు ప్రబలుతాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే గోదావరి పరివాహక ప్రాంతంలోని పంచాయతీ, ఆర్‌అండ్‌బీ రహదారులు చాలాచోట్ల దెబ్బతినగా.. ఇప్పట్లో రాకపోకలు కొనసాగే అవకాశం కనిపించడంలేదు. ఇక విద్యుత స్తంభాలు, లైన్లు దెబ్బతినడంతో గ్రామాలు అంధకారంలో మగ్గుతుండగా.. విద్యుత పునరుద్దరణకు కనీసం నెలపడుతుందని అధికారులు అంచనావేస్తున్నారు. వరద కారణంగా బోర్లు, బావుల్లోని నీరు కలుషితం కావడంతో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. యంత్రాంగం వరద గ్రామాలకు తాగునీటిని అందించాల్సిన



అవసరం ఉంది. పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ సేకరించిన ప్రాథమిక సమాచారంతో తెలిసింది. వర్షాలు, వరద తగ్గుముఖం పట్టడంతో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా వేయడంలో నిమగ్నమయ్యారు. ప్రధానంగా పత్తి, మొక్కజొన్న, వరి పంటలు పెద్ద మొత్తంలో దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా వారికి నీట మునిగిన పత్తి పొలాలను రక్షించుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. వరినారు మడులు నీట మునగడం వల్ల నారు కుళ్లి నష్టం వాటిల్లుతుందని, స్వల్పకాల వరి రకాలను నేరుగా విత్తుకోవాలని తద్వారా కొంత లబ్ధిచేకూరుతుందని వివరించారు. అయితే గోదావరి వరద ప్రభావిత గ్రామాల్లో పంట నష్టం అంచనా వేయడం కష్టంగా ఉంది. వరద పూర్తిగా తగ్గితే కాని నష్టం అంచనా వేయలేమని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. గోదావరిదలతో అతలాకుతలం అయిన భద్రాద్రి జిల్లాలో సహాయ, పునరావాస చర్యలపై సీఎస్ సోమేశ్‌కుమార్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్, ఇతర సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలానికి ఒక అధికారిని నియమించి సహాయ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతిగ్రామంలో మెడికల్, విద్యుత్, శానిటేషన్ విభాగాల బృందాలను నియమించినట్లు పేర్కొన్నారు. ఇతర జిల్లాల పారిశుధ్య సిబ్బందితో సహాయక చర్యలు చేపట్టామని, ప్రస్తుతం 436 వైద్య శిబిరాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయా శిబిరాల్లో ఇప్పటి వరకు పదివేలమందికి పైగా వైద్య చికిత్సలు అందించినట్లు చెప్పారు. గర్భిణులకు పీహెచ్‌సీల్లో వైద్యం అందిస్తున్నామని, ప్రతి పునరావాస కేంద్రంలోనూ వైద్య శిబిరాల ఏర్పాటు చేసినట్లు వివరించారు. అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు వివరించారు. మరోవైపు భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. ప్రస్తుత నీటిమట్టం 54.00 అడుగులకు చేరింది. దాదాపు 14,77,537 క్యూసెక్కుల నీటి ప్రవాహం కొనసాగుతోంది. మరోవైపు భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. 53 అడుగులలోపు తగ్గగానే మూడో ప్రమాద హెచ్చరికను అధికారులు ఉపసంహరించనున్నారు.గోదావరి వరద ఉగ్రరూపం దాల్చి తిరిగి తగ్గుముఖం పట్టినా రామాలయం పడమర మెట్లు, విస్తా కాంప్లెక్స్, నిత్యాన్నదాన సత్రం, పలు దుకాణాలు ఇంకా గోదావరి వరద నీటిలోనే మునిగి ఉన్నాయి. ఉత్తర ద్వార ప్రాంగణం, మిథిలా స్టేడియం వద్ద కూడా ఇంకా వరద నీరు నిలిచిపోయింది. సీఎం కేసీఆర్ రివ్యూలో మందలించినా జిల్లా యంత్రాంగం తీరు మారలేదు. స్పెషల్ అధికారులున్నా రామాలయం పరిసర ప్రాంతాల్లో వరద నీటిని తోడేయడంలో విఫలమయ్యారు. భారీగా వరదవస్తోందని తెలిసినా ముందే సింగరేణి మోటార్లను తెప్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. సీఎం కేసీఆర్ సూచన చేసినా వరద నీరు ఎత్తి పోయడంలో అధికారులు విఫలమయ్యారు. భారీ వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు వరద నీరు పోటెత్తింది. ఈ క్రమంలోనే మేడిగడ్డ బ్యారేజీ గ్రావిటీ కాలువ, కరకట్ట కోతకు గురయ్యాయి. సుమారు 100 మీటర్ల మేర కోతకు గురికాగా.. ప్రస్తుతం వరద ప్రవాహం తగ్గడంతో దర్శనమిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ గ్రావిటీ కాలువ, కరకట్ట కోతకు గురయ్యాయి. మేడిగడ్డ పంప్‌హౌస్ నుంచి జలాలను తరలించే గ్రావిటీ కాలువ పలుచోట్ల కోతకు గురైంది. వరద నీరు తగ్గడంతో కోతకు గురైన ప్రాంతాలు ప్రస్తుతం దర్శనమిస్తున్నాయి. బ్యారేజీలో నీటి నిల్వ చేపడితే బ్యాక్ వాటర్ వల్ల గ్రామాలు ముంపునకు గురి కాకుండా ఉండేందుకు అంబట్‌పల్లి, సూరారం, బెగ్లూర్ గ్రామాల వరకు కరకట్టను నిర్మించారు. గోదావరి వరద మేడిగడ్డ బ్యారేజీ ప్రాంతంతో పాటు ఈ గ్రామాలనూ ముంచెత్తింది. వరద తగ్గడంతో బెగళూర్, బొమ్మాపూర్ శివారు ప్రాంతాల్లో సుమారు 100 మీటర్ల మేర కరకట్ట కోతకు గురై.. బండరాళ్లు కొట్టుకుపోయాయి. అలాగే గ్రావిటీ కాలువ మార్గంలోనూ కోతలు ఏర్పడ్డాయి.కోతకు గురైన మేడిగడ్డ బ్యారేజీ గ్రావిటీ కాలువ, కరకట్ట.. 100 మీటర్ల మేర దెబ్బతింది.

## కొత్త రికార్డుల్లో మిర్చి ధర

వరంగల్,జూలై19: రాష్ట్రంలో మిర్చి ధర కొత్త రికార్డులను సృష్టిస్తోంది. తెలంగాణలోనే పెద్దదైన ఎనుమాముల మార్కెట్లో వండర్ హాట్ రకం క్వింటా 32వేలను దాటింది. ధర బాగున్నందున మిర్చి నిల్వ చేసుకున్న రైతులు అమ్ముకోవాలని మార్కెట్ అధికారులు సూచించారు. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ మిర్చి రైతులపై కాసుల వర్షం కురిపిస్తోంది. కొన్నాళ్లుగా మిర్చిధరలు పెరుగుతు న్నట్లు కనిపిస్తున్నా.. మంగళవారం మాత్రం కొత్తపుంతలు తొక్కింది. ఏనుమాముల మార్కెట్లో తాజాగా వండర్ హాట్ రకం ఏకంగా 32వేల 500 గరిష్ట ధర నమోదు చేసింది. యూఎస్- 341 రకం 29వేలు పలికింది. తేజ రకం 23వేల 500 రూపాయలకు చేరింది. గత సీజన్లో శీతల గిడ్డంగుల్లో నిలువ చేసిన మిర్చికి గరిష్ఠ ధరలు దక్కాయని మార్కెట్ కార్యదర్శి రాహుల్ తెలిపారు. ఇదే అనువైన సమయమని... నిల్వ చేసుకున్న రైతులు సరుకు అమ్ముకుంటే మంచి లాభాలు వస్తాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకా పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. వండర్ హాట్ ధర క్వింటాలుకు రూ.32వేల 500కు చేరింది. 1048 రకం మిర్చి రూ.25వేలు పలికింది. తేజ రకం రూ.23,500. ఈ రకాల మిర్చి మంచి ధర పలుకుతోంది.

### సూక్ష్మ పరిశీలన.. లోతైన విశ్లేషణ

# సీఎం కేసీఆర్ సొంతం

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి అంశాన్ని సూక్ష్మ దఅష్టితో పరిశీలించడం, లోతుగా విశ్లేషించడం అన్నది సీఎం కేసీఆర్ కు వెన్నతో పెట్టిన విద్య అు, ఇవి కేసీఆర్ తో ఉన్న 22 సంవత్సరాల అనుబంధంలో తాను గమనించిన అంశాలు, ప్రతి అంశం పై కెసిఆర్ కు పక్కా విజన్ ఉంటుంది, ఆ విజన్ తోనే రాష్ట్రంలో అభివఅద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు వినోద్ కుమార్ తెలిపారు



ఈ సందర్భంగా సిజిన్ సంస్థ ఆధ్వర్యంలో కాకతీయ గవర్నెన్స్ ఫెలోస్ ( కే.జీ.ఎఫ్ ) ప్రతిధులు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ, పంచాయతీ రాజ్, ఆర్థిక, స్త్రీ శిశు సంక్షేమ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలు సహా పాలు ఇతర శాఖలు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ప్రగతి నివేదికపై రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే. రామకఅష్ణారావుతో కలిసి విశ్లేషించి, ఆయా రంగాల ప్రగతి పురోగతి సర్వే నివేదికలను పరిశీలించారు. రాష్ట్ర ప్రణాళిక శాఖ కార్యక్రమాలను కూడా వినోద్ కుమార్ విశ్లేషించి, అందుకు అనుగుణంగా ఆయా శాఖలకు పలు సూచనలు చేశారు.

ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే. రామకఅష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర సమగ్ర అభివఅద్ధి కోసం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అర్థ గణాంక శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన " తెలంగాణ స్టేట్ ఎట్ ఏ గ్లాన్స్ 2022 " డేటా బుక్ , పిడుగు ప్రమాదం నుంచి సురక్షితంగా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టీఎస్ డిపిఎస్ సంస్థ ముద్రించిన వాల్ పోస్టర్ ను, " వెదర్ అండ్ క్లైమాతోలాజి ఆఫ్ తెలంగాణ " పబ్లికేషన్ ను వినోద్ కుమార్, రామకఅష్ణారావు, సహా ఇతర అధికారులు ఆవిష్కరించారు. సిజిన్ సంస్థ ఫౌండర్, అమెరికా కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్, ప్రముఖ ఆర్థికవేత్త కార్తిక్ మురళీధరన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడగా, కార్యదర్శి రోనాల్డ్ రోస్, అర్థ గణాంక శాఖ డైరెక్టర్ దయానంద్, ప్రణాళిక శాఖ డైరెక్టర్ షేక్ మీరా, టీ.ఎస్.డీ.పీ.ఎస్. సంస్థ ఈ.వో. రామకఅష్ణ, శివ కుమార్, ప్రసాద్, ప్రముఖ వాతావరణవేత్త డాక్టర్ వై.వీ. రామారావు, తదితరులు పాల్గన్నారు.

# వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

మొదటిపేజీ తరువాయి..

మంత్రి మాట్లాడారు. ప్రకృతి ప్రకోపంతో మునుపెన్నడూ లేని అతి వర్షాలు, వరదలతో రాష్ట్రం అతలాకుతలం అయ్యిందని, ఊర్లకు ఊర్లు నీట మునిగిపోయి పంటలు, ఇండ్లు, రోడ్లు, దెబ్బతిని అపారమైన నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముంపు ప్రాంతంల్లో దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించి తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాలతో అధికార యంత్రాంగం అంతా అవసరమైన చర్యల్లో నిమగ్నమై ఉందన్నారు. దానిలో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటన చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన లిఫ్ట్ లు వరదలతో దెబ్బతిన్నాయని వాటికి మరమ్మతులు చేపడితేనే పంటలకు నీళ్లు అందిస్తాయని అన్నారు. గ్రామంలో బారీ వర్షాలతో ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్న వారికి రానున్న 45 రోజులలో డబుల్ బెడ్ రూమ్ లు నిర్మించి ఇచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, రోడ్లు విషయమై ట్రాన్స్ కో, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ శాఖ అధికారుల తో అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించనున్నట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, కలెక్టర్ రవి, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## గజల్ గాయకుడు భూపీందర్ సింగ్ కన్నుమూత

**సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, సీఎం ఏక్‌నాథ్**

ముంబై,జూలై19: ఐదు దశాబ్దాలపాటు తన గాత్రంతో అలరించిన గజల్ గాయకుడు భూపీందర్ సింగ్(82) ఇక లేరు. సోమవారం రాత్రి ఆయన కన్నుమూశారు. కోలన్ కేన్సర్, కోవిడ్ అనంతర సమస్యలతో ముంబై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. మోహమ్మద్ రఫీ, ఆర్డీ బర్మాన్, మదన్ మోహన్, లతా మంగేష్కర్, గుల్జర్‌లకు సమకాలీకుడు ఈయన. ఆయన భార్య ప్రముఖ గాయకురాలు మిథాలీ సింగ్. ధరమ్‌కాంటా చిత్రంలోని ధునియా ఛూటే.. యార్ నా ఛూటే, సితారా చిత్రంలో 'థోడీ సీ జమీన్ థోడా ఆస్మాన్' పాటలు ఆయనకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. నామ్ గుమ్ జాయేగా, దిల్ ఢూండ్తా హై.. మరిచిపోలేని క్లాసిక్స్‌గా నిలిచిపోయాయి. యూరిన్ ఇన్‌ఫెక్షన్‌తో పది రోజుల కిందట ఆస్పత్రిలో చేరిన భూపీందర్‌కు.. ఆ తర్వాత కొవిడ్ 19 పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. అయితే కోలన్ క్యాన్సర్, కొవిడ్ ఎఫెక్ట్‌తో ఆయన సోమవారం రాత్రి 8గం. ప్రాంతంలో మరణించారని వైద్యులు తెలిపారు.భూపీందర్‌సింగ్ ఢిల్లీ ఆల్ ఇండియా రేడియోలో సింగర్‌గా కెరీర్‌ను ప్రారంభించారు. ప్రఖ్యాత సంగీత దర్శకుడు మదన్ మోహన్ దృష్టిలో పడి సినిమా అవకాశాలు అందుకున్నారు. 1964లో చేతన్ ఆనంద్ దర్శకత్వంలో వచ్చిన హఖీఖత్ ఆయన తొలి చిత్రం. అయితే ఆయన సోలో ట్రాక్ మాత్రం రెండేళ్ల తర్వాత ఆఖ్రీ ఖాట్ చిత్రంలోనే (రుత్ జవాన్ జవాన్ రాత్ మెహర్‌బాన్...) పాడారు. 1980లో సినిమాలకు మెల్లిగా దూరం అవుతూ వచ్చిన ఆయన.. భార్య మిథాలీతో కలిసి ప్రైవేట్ ఆల్బమ్స్ చేస్తూ వచ్చారు. కేవలం సింగర్‌గానే కాకుండా.. గిటారిస్ట్‌గా హరే రామా హరే కృష్ణ చిత్రంలో 'దమ్ మారో దమ్', యాదోన్ కీ బారాత్ చిత్రంలో 'చురా లియా హై', 'చింగారి కోయ్ భడ్కే', షోలే చిత్రంలోని 'మెహబూబా ఓ మెహబూబా' లాంటి సూపర్ హిట్ సాంగ్స్‌కు పని చేశారు. ఈ పాటల్లో గిటార్ మ్యూజిక్‌లు ఎంత ఫేమస్ అయ్యాయో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. భూపీందర్ సింగ్ మృతిపై సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే ఈ మేరకు ఓ సంతాప ప్రకటన విడుదల చేశారు. ప్రధాని మోడీ తదితర నేతలు కూడా సంతాపం తెలిపారు.

## ఢిల్లీ హైకోర్టుకు అగ్నిపథ్ పిటిషన్ బదిలీ

**కీలక నిర్ణయం తీసుకున్న సుప్రీం కోర్టు**

న్యూఢిల్లీ,జూలై19: కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పిటిషన్లను ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేసింది. వీటితో పాటు కేరళ, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల హైకోర్టుల్లో దాఖలైన పిటిషన్లను కూడా ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. పెండింగ్ కేసుల బదిలీపై పిటిషనర్లకు ఎలాంటి అభ్యంతరాలున్నా ఢిల్లీ హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు విచారణ ఆపాలని ఆయా కోర్టులకు సుప్రీం వెల్లడించింది. అగ్నిపథ్‌పై ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న కేసులు సహా బదిలీ చేసిన పిటిషన్‌లను కూడా



పరిశీలించాలని ఢిల్లీ హైకోర్టుకు సుప్రీం స్పష్టం చేసింది. జూన్ 14న అగ్నిపథ్ పథకాన్ని కేంద్రం ప్రకటించింది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా నిరసన జ్వాలలు ఎగసిపడ్డాయి. ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, తెలంగాణ, బంగాల్, హరియాణా ఇలా చాలా రాష్ట్రాల్లో హింసాత్మకంగా ఆందోళనలు జరిగాయి. అగ్నిపథ్‌ను ఉపసంహరించుకొని పాత నియామక పద్ధతిని పునరుద్ధరించాలని యువత రోడ్లపైకి వచ్చి ఆందోళన చేశారు. రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. మరోవైపు దేశవ్యాప్తంగా 'అగ్నిపథ్' పథకానికి విశేష స్పందన లభించింది. భారత వాయుసేనలో ఖాళీలకు 7.50 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. భారత వాయుసేన చరిత్రలో ఇంత అత్యధిక స్థాయిలో దరఖాస్తులు రావడం ఇదే తొలిసారని అధికారులు తెలిపారు. వాయుసేన అగ్నిపథ్ రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తుల ప్రక్రియ జూన్ 24న ప్రారంభం అయింది. జులై 5తో ముగిసింది.

## రైతు భీమా చేసుకోవడానికి అవకాశం

**లింగాలఘనపురం జూలై 19 (ప్రజామంటలు):** కొత్తగా భూమి రిజిస్టర్ చేసుకున్న రైతులు, గతంలో రైతు భీమా చేసుకోని రైతులు ఈ సంవత్సరం రైతు భీమా (రైతు మరణిస్తే వచ్చే 5 లక్షల భీమా) చేసుకోవడానికి అవకాశం ఉన్నదని, ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. రైతు భూమి 22.06.2022 లోపు రిజిస్టర్ చేసుకొని ఉండాలని, రైతులు 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, వయస్సు పక్కాగా ఆధార్ కార్డ్ ప్రకారమే తీసుకుంటారని తెలిపారు. ఎన్ని చోట్ల భూమి ఉన్న ఒక ఊరిలో మాత్రమే భీమా కు అవకాశం ఉంటుందని, రైతే స్వయంగా వచ్చి నామినేషన్ ఫారం మీద సంతకం చేసి భూమి పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్ ఎఇఓ కు అందజేయాలని తెలిపారు. ఇప్పుడు భీమా చేసుకోకపోతే ఇంకో సంవత్సరం వరకు భీమా చేసుకోవడానికి అవకాశం ఉండదని, రైతు మరణించిన తరువాత వచ్చి ఎంత మంది అధికారులను, ప్రజా ప్రతినిధులను అడిగినా కూడా భీమా సొమ్ము ఇప్పించలేమని తెలిపారు. అవకాశాన్ని వినియోగించు కోవాలని వెంకటేశ్వర్లు ప్రకటన లో కోరారు.



## కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**తూప్రాన్ జూలై 19 (ప్రజామంటలు):** మెదక్ జిల్లా తూప్రాన్ మండల ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని హార్ట్



టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ మూడే రవినాయక్ అన్నారు. మంగళవారం నాడు తూప్రాన్ మండల పరిధిలో ఉన్న బాలుర ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులను కోల్పోయి చదువుకుంటున్న విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లడుతూ గత 12 సంవత్సరాలుగా వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పుస్తకాలు, ఫీజులు, యూనిఫామ్ లు అందించడం జరుగుతుందని తెలిపారు. నేడు పాఠశాలలో 26 మంది విద్యార్థులకు ఆరు నోటు పుస్తకాలతో కూడిన సెట్ ను అందించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు పాఠశాల విద్యార్థులకు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట లక్ష్మీ మాట్లాడుతూ చదువు మాత్రమే విద్యార్థుల భవిష్యత్తును మార్చగలుగుతుందని అన్నారు. పేద విద్యార్థులకు హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ నోటుపుస్తకాలను అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. హెచ్ టూ హెచ్ సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు, నేడు పాఠశాలలో 26 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న మూడే రవినాయక్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిరెడ్డి, యోహాన్, దుర్గారెడ్డి, మధుసూదనరావు, చంద్రారెడ్డి, రమేష్ గంగాల, శ్రీనివాస రావు, ప్రభాకర్, సురేష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



నేడు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల జూనియర్ కళాశాల పోస్టర్లను ఎస్.ఎఫ్.ఐ., పి.డి.ఎస్.యు నాయకులు మంగళవారం ఆవిష్కరించగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, పిడిఎస్యు జిల్లా ఇంఛార్జి రాజేందర్.

## ఆదిత్యకు నివాళులు అర్పించిన మంత్రి కొప్పుల, వివిధ పార్టీల నాయకులు

**కరీంనగర్ జూలై 19 (ప్రజామంటలు):** కరీంనగర్ శ్రీపురం కాలనీ కి చెందిన లయన్స్ క్లబ్ బాధ్యులు రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యులు ప్రముఖ ఇంజనీర్ కోల అన్నారెడ్డి కుమారుడు ఆదిత్య ఆదివారం కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా మంగళవారం కరీంనగర్‌లోని అలకాపురి కాలనీలోని హిందు శ్మశాన వాటికలో అంతక్రియలు జరిగాయి. రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,



సుడా చైర్మెన్ జివి రామకృష్ణరావు, మాజీ ఎమ్మెల్సీలు నారాదాసు లక్ష్మన్‌రావు, టి. సంతోష్‌కుమార్, టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బోగినపల్లి రవీందర్‌రావు, మాజీ నగర డిప్యూటి మేయర్ గుగ్గిల్లపు రమేష్, అభాస్‌శమి, అర్బన్ బ్యాంక్ చైర్మెన్ కర్ర రాజశేఖర్, వివిధ డివిజన్ల కార్పోరేటర్లు, వివిధ పార్టీల నాయకులు, లయన్స్ క్లబ్, అలయన్స్ క్లబ్, రెడ్‌క్రాస్ సోసైటి బాధ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు అదిత్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.

## వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**సీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా**

**జఫర్ గడ్ జూలై 19 (ప్రజామంటలు):** వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జనగామ జిల్లా జఫర్గడ్ మండల కేంద్రంలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మాన్యపు బుజేందర్ తో కలిసి రమేష్ రాజా విలేకరులతో మాట్లాడారు. వరదల కారణంగా రాష్ట్రంలో భారీ స్థాయిలో నష్టం వాటిల్లిందని, లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, జరిగిన నష్టాన్ని అంచనా వేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తక్షణం పంట సాయం అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఫలితంగా రైతాంగం ఆందోళన చెందుతోందని తెలిపారు. దూర దృష్టి లోపంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వరదల ముంపుకు గురి అయిందని, భారీగా నష్టం వాటిల్లిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు వరదలకు విదేశీ కుట్ర ఉందని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరోపించారని, ఏ దేశాలు కుట్ర చేశాయో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు తగ్గితేనే భద్రాచలం ప్రమాదం నుండి బయట పడుతుందని, దానికోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు తగ్గించేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రభుత్వానికి సూచించారు. వరదలతో నిరాశ్రయులైన ప్రజలను, పంట



నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయించాలని, జరిగిన నష్టాన్ని అంచనా వేసి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులను రాబట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పచ్చదనం పెంచేందుకే విత్తనాలు వెదజల్లే కార్యక్రమం

**రఘునాథపల్లి జూలై 19 (ప్రజామంటలు):** అడవులను దట్టమైన అడవులుగా మళ్లీ చూడాలని పచ్చదనాన్ని మరింత పెంచాలని గుట్టలపై విత్తనాలు వెదజల్లే కార్యక్రమం చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. మంగళవారం రఘునాథపల్లి మండలంలోని దొడ్డి గుట్టపై డ్రోన్ ద్వారా విత్తనాలను వెదజల్లే కార్యక్రమాన్ని అటవీశాఖ అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ సందర్శించి తిలకించారు. రఘునాథపల్లి మండలానికి దొడ్డిగుట్ట సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో అడవిలో ఉంది అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ జడ్పీ సీఈఓ విజయలక్ష్మి డి ఆర్ డి ఏ పి డి రాంరెడ్డి అటవీ శాఖ అధికారి నాగభూషణం లతో కలిసి జీవులలో గుట్ట పైకి చేరుకోగా అప్పటికే సిద్ధంగా ఉన్న సహకారంతో అటవీశాఖ సిబ్బంది విత్తనాలను డ్రోన్ ద్వారా పైకి పంపి వెద చల్లింపజేశారు. అనంతరం అధికారులు గుట్ట క్రింది భాగంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు అన్ని రకాల మొక్కల పేర్లను కలెక్టర్కు వివరిస్తూ వాటి ఆవశ్యకతను తెలియజేశారు. మొక్కలు నాటిన అనంతరం కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ లక్ష్యంగా పెట్టుకోవాలని ఇంటింటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉధృతం చేయాలన్నారు ఇది ఒక బృహత్తర ప్రణాళిక అని భవిష్యత్తు కాలంలో వాతావరణం లో మార్పు చేర్పులకు సమతుల్యంగా కాలాలకు నియంత్రణ ఇస్తుందని అన్నారు మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణకు మానవాళికి దోహదం చేసే హరితహారాన్ని



సమాజంలో విస్తృత పరిచేందుకు మనమందరం భాగస్వాముల మవుదామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ జడ్పీ సీఈవో విజయలక్ష్మి డిఆర్డిఏ పిడి రాంరెడ్డి, అడవి శాఖ అధికారి నాగభూషణం, తాహసిల్దార్ అన్వర్, ఎంపీడీవో హసీమ్, సర్పంచ్ పోకల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో ఫ్లాష్ మొబ్

- **అపోలో ఒకేషనల్ కాలేజ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**

**హుస్నాబాద్ జూలై 19 (ప్రజామంటలు):** ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే నినాదాలతో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శ్రీ అపోలో వొకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం "ఫ్లాష్ మొబ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని రోడ్ షో చేస్తూ స్థానికులకు తెలియపరిచారు. అనంతరం కళాశాల విద్యార్థిని, విద్యార్థులు నృత్యాలు చేసి అందరిని ఆకట్టుకున్నారు. పేద,వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించేందుకు ఫండ్ సేకరించడం జరిగింది. ఈ సేకరణలో భాగంగా ఫ్లాష్ మొబ్ కు హాజరైన మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులా రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేముల గణేష్, డైరెక్టర్ వేముల అంజయ్య, అధ్యాపక బృందం మమత, ప్రవీణ్,



అనిత సుజాత రాజేంద్ర ప్రసాద్, అధ్యాపేకతర బృందం శేఖర్, రాజు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన భగీరథ నీటిని తాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- **హుస్నాబాద్ ల్యాబ్ మైక్రోబయాలజిస్ట్ ఎల్. ప్రభాకర్**

**హుస్నాబాద్ జూలై 19 (ప్రజామంటలు):** హుస్నాబాద్ మండలం నాగారం గ్రామ పంచాయతీలో మిషన్ భగీరథ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ త్రాగునీటి నాణ్యత పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. హుస్నాబాద్ నీటి పరీక్ష ప్రయోగశాల మైక్రోబయాలజిస్ట్ ఎల్, ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ పోలోజు రాజ్ కుమార్ ప్రయోగాత్మకంగా నీటి పరీక్షలు బోర్ వెల్ వాటర్, ఆర్ఓ వాటర్, మరియు మిషన్ భగీరథ వాటర్ లకు తేడా పరీక్షల ద్వారా చూపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బత్తుల సునీత శ్రీనివాస్ మాట్లాడుతూ.... స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీటిని సేవించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరు మిషన్ భగీరథ నీటిని మాత్రమే త్రాగాలని, ఆర్ఓ వాటర్ తాగడం వల్ల నష్టాలు ఉన్నాయని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ మమత, గ్రిడ్ ఏఈఈ సాయి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాజమణి, ఏఎన్ఎం పద్మ, ఆశా



కార్యకర్త రేణుక, అంగన్వాడీ టీచర్, వార్డు మెంబర్స్, కరోబార్, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## బానోత్ స్నేహ పుట్టినరోజు

**ఎగ్జామ్ పాడ్స్ పంపిణీ**

**జనగామ జూలై 19 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ జడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో మంగళంపల్లి రాజు అధ్యక్షతన మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బానోత్ స్నేహ పుట్టినరోజు సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ పంపిణీ చేయగా ముఖ్య అతిథిగా కె.కె. హాస్పిటల్స్ చైర్మన్ సుల్తాన్ రాజా, నెల్లుట్ల ప్రీతమ్, పానుగంటి ప్రవీణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ పంపిణీ చేసి కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో మేము సైతం ఫౌండేషన్ అధ్యక్షుడు తుంగ కౌశిక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గన్ను కార్తీక్, ప్రధాన కార్యదర్శి



మహ్మద్ అబ్బాస్, ఉపాధ్యక్షులు ఆసర్ల సుభాష్, కొండ్ర ప్రవీణ్, రుద్ర, అనూష,అరుణ్, కొయ్యడ రవి పాల్గొన్నారు.

## చేనేత కార్మిక సంఘం జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా చితుకుల అంజయ్య, దోర్నాల కుమార స్వామి

**జనగామ జూలై 19 (ప్రజామంటలు):** చేనేత కార్మిక సంఘం జనగామ జిల్లా ద్వితీయ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా చితుకుల



అంజయ్య (వడిచర్ల) ప్రధాన కార్యదర్శిగా దోర్నాల కుమార స్వామి, (బాణపురం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసంధదర్భంగా కమిటి రాష్ట్ర అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీనర్సయ్య, తాటిపాముల వెంకట్రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంగళంపల్లి జనార్దన్ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా చేనేత కార్మికులకు సామాజిక వర్గానికి ఎల్లవేళలా శ్రేయస్సు కోసం తప్పనిసరి పాటు పడతామని, సంఘం బలోపేతానికి కృషి చేస్తామని ఎన్నిక సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## హరితహారం మొక్కలను నరికి వేసిన వారిపై కేసు నమోదు

**హన్మకొండ జూలై 20 (ప్రజామంటలు):** కమలాపూర్ గ్రామ పరిధిలోని కనిపర్తి,



దేశ రాజ్ పల్లె ఊళ్ల మద్య గల రోడ్డుకిరువైపులా పచ్చదనం కోసం నాటిన హరితహారం మొక్కలను రైస్ మిల్లు యజమాని వారి వాహనాలకు చెట్ల కొమ్మలు అడ్డుగా వస్తున్నాయని నరికివేయించారు. దేశరాజు పల్లికి చెందిన దాసరి శ్రీనివాస్ సోమవారం కమలాపూర్ పోలీస్ స్టేషన్లో కనిపర్తి శివారు రైస్ మిల్లు యాజమాన్యంపై ఫిర్యాదు చేశారు. సీఐ సంజీవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లక్ష రూపాయల రుణ మాఫీ చేయాలని సంతకాల సేకరణ

**రఘునాథపల్లి జూలై 19 (ప్రజామంటలు):** లక్ష రూపాయల రుణ మాఫీ చేయాలని



రఘునాథ పల్లి బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పాశం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఇన్చార్జ్ రంగారెడ్డి రైతుల సంతకాల సేకరణ కార్యక్రమం మంగళవారం ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల వేణు కుమార్ కిసాన్ మోర్చామండల ప్రధాన కార్యదర్శి తోట మహేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ద్యవరా రాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు మల్కాపురం శ్రీకాంత్ గౌడ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కీర్తి వెంకటేష్, పొన్నగంటి రాజు పాల్గొన్నారు.

## తమ్మెర లక్ష్మినర్సింహారావు జన్మదినం

**పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, పెన్సిల్స్ పంపిణీ**

**జనగామ జూలై 19 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ జనగామ ఆధ్వర్యంలో పూర్వ జిల్లా గవర్నర్ లయన్ తమ్మెర లక్ష్మినర్సింహారావు జన్మదినం సందర్భంగా



మంగళవారం ఎంపిపిఎస్, బిఎస్ దేవరుప్పుల పాఠశాలలో పిల్లలకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పెన్సిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షుడు కూతటి ఉప్పలయ్య మాట్లాడుతూ నిరుపేదలు, బీదవారిని ఆదుకోవడములో లయన్స్ క్లబ్ లు ముందు వరసలో ఉంటాయని, అవసరార్థులు కోరినట్లయితే సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమములో డిస్ట్రిక్ట్ గవర్నర్ లైజన్ ఆఫీసర్ లయన్ కృష్ణ జీవన్ బజాజ్, అధ్యక్షుడు లయన్ కూతటి ఉప్పలయ్య, రీజియన్ చైర్మన్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, కార్యదర్శి లయన్ చిదురాల బాబు, కోశాధికారి లయన్ సముద్రాల సందీప్, స్కూల్ ప్రిన్సిపాల్ కర్రె లలితా, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన మేడే రాజీవ్ సాగర్ ను వారి నివాసంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, రాధిక దంపతులు.

## రైతు సంఘం అధ్యక్షుడు భూమరెడ్డికి పరామర్శ

**కథలాపూర్ జూలై 19 (ప్రజామంటలు):** కథలాపూర్ మండల రైతు సంఘం అధ్యక్షుడు గడ్డం భూమరెడ్డిని మంగళవారం పలువురు పరామర్శించారు.



ఇటీవల అనారోగ్యంతో ఆయన మేనమామ తిపిరెడ్డి రాజారెడ్డి మరణించగా దశదిన కర్మ మంగళవారం జరిపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్, త్యాగధునుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మారంపల్లి రవీందర్ తదితరులు పరామర్శించారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు కాయితి నాగరాజు, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఎండి అజీమ్, తొట్ల అంజయ్య, పులి హరిప్రసాద్, వెలిచాల సత్యనారాయణ, శ్రీహరి, దేవారెడ్డి, కాశవత్రి వంశీ తదితరులు ఉన్నారు.

## నర్సరీలను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణిప్రవీణ్

**జగిత్యాల జూలై 19 (ప్రజామంటలు):** హరిత హారం కార్యక్రమంలో భాగంగా



ఏమేమి మొక్కలు నాటా లో పరిశీలించటం జరిగినది. అదేవిధంగా వర్షాల కారణంగా దెబ్బతిన్న చెట్లని రీప్లేస్ చెయ్యడం మరియు వంగిన విరిగిన మొక్కల్ని సరిచెయ్యడం. ప్రతి వార్డ్ లలో ఇంటి ఇంటికి మొక్కలు పంపిణీ చెయ్యడానికి మొక్కలని సిద్ధంగా ఉంచాలని హరిత హారం కో ఆర్డినేటర్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. కార్యక్రమంలో హరిత హారం కో ఆర్డినేటర్ స్రవంతి, నాయకులు అల్లాల ఆనందరావు, బాలె శంకర్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా కేంద్రంలోని పలు బేకరి, బారు అండ్ రెస్టారెంట్, బిర్యానీ సెంటర్ల ను ఆకస్మిక తనిఖీ చేసిన ఇంచార్జి ఫుడ్ సేఫ్టీ అధికారిని పి. స్వాతి.. నాణ్యత లేని వాటిని శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపించిన అధికారులు.

## ధర్మపురి మండల, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం

**ధర్మపురి జూలై 19 (ప్రజామంటలు):** మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా రందేని మోగిలిని, ధర్మపురి పట్టణ అధ్యక్షులుగా అప్పం తిరుపతి ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి నియమించారు. నియామక పత్రాన్ని



ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మరియు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ధర్మపురి మండల,పట్టణం లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి తోడ్పడుతామని అలాగే యువకులను ఏకతాటిపైకి తీస్కొనివచ్చి ప్రజాసమస్యలపై నిత్యం పోరాడుతామని అన్నారు. ఈ నియామనికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అలాగే రాష్ట్ర యూత్ అధ్యక్షులు శివసేన రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు గుండ మధు, ధర్మపురి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సింహారాజు ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.

# సఖి సన్నిధి .. అతివలకు పెన్నిధి

- వేధింపుల పై తక్షణ స్పందన
- అందుబాటులో హలో సఖి టోల్ ఫ్రీ నెంబర్ 181





**జూలై 19 (ప్రజామంటలు):** నిత్యం ఏదో ఒక చోట, ఏదో ఒక సంఘటనలో మహిళలు భాదితులు కుమిలి పోతున్నారు. వీటిలో గృహ హింస ఘటనలే ఎక్కువగా ఉంటున్నాయి. ఇలాంటి సమయంలో పోలీసు స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసేందుకు పలువురు చోరవ చూపడం లేదు. వీరికి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాల్లో సఖీ కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. జగిత్యాల జిల్లా కేంద్రంలో 26 ఏప్రిల్ 2019 న అప్పటి కలెక్టర్ శరత్ దీన్ని ప్రారంభించారు. ఈ కేంద్రానికి సీఈవో గా మూగల







జయశ్రీ, గౌరవ సలహాదారుగా టీ సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు న్యాయవాది హరి అశోక్ కుమార్, అడ్మిన్ గా మనీలా, పర్యవేక్షకులుగా జిల్లా సంక్షేమ అధికారి నరేశ్ వ్యవహరిస్తున్నారు. ఈ కేంద్రం ద్వారా మహిళలు క్లిష్ట సమయాల్లో తగిన సలహాలు, కౌన్సెలింగ్, అవసర సలహాలు అందుకుంటున్నారు. మహిళలకు హక్కులు, చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారు.

**సేవలు ఇవీ..**

**సఖీ కేంద్రం ముఖ్య ఉద్దేశ్యం:**

ఒకే చోట బాధిత మహిళలకు అన్నివసతులు, రక్షణ తో కూడిన సేవలు అందజేయడం ఇక్కడ కౌన్సెలింగ్, పోలీస్, న్యాయ, వైద్య, సహాయం లభిస్తుంది. అవసరం ఉన్న మహిళలకు తాత్కాలిక వసతి సౌకర్యాలు ఉంటాయి. ఏ చిన్న కష్టం వచ్చినా మహిళలు హెల్ప్ లైన్ నెంబర్ 181 ద్వారా సఖీ కేంద్రాన్ని సంప్రదించవచ్చు. ఇది 24 గంటలు పనిచేస్తుంది. బాధిత మహిళలు కోరితే 1 నుంచి 5 రోజుల వరకు తాత్కాలిక ఆశ్రయం కల్పిస్తారు. భాదిత మహిళల వివరాలు గోప్యంగా ఉంచుతారు. దంపతులను వేర్వేరుగా, జంట గా కౌన్సెలింగ్ నిర్వహించి, కలహాలకు కారణాలు తెలుసుకొని తగిన సలహాలు, సూచనలు ఇస్తూ అవసరం అయిన సహాయం అందిస్తూ విడిపోయే జంటలను ఒక్కటిగా చేస్తున్నారు. అవగాహన సమావేశాలు తరుచుగా జిల్లా, డివిజన్, మండల, గ్రామీణ ప్రాంతాల్లో సైతం నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు 50 వేల మందికి పైగా అవగాహనకల్పించారు. సద్వినియోగం చేసుకోవాలి

**సఖీ అడ్మిన్ మనీలా:**

సఖీ కేంద్రాన్ని జిల్లాలోని అన్ని ప్రాంతాలకు,అన్ని రంగాలకు చెందిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలి. సఖీ కేంద్రానికి వస్తున్న భాదితులకు అండగా ఉంటున్నాము. ఇప్పటివరకు సఖీ కేంద్రం ఆధ్వర్యంలో 286 వరకు అవగాహన సమావేశాలు నిర్వహించాం. జిల్లా కలెక్టర్ రవి ఆదేశాలు పాటిస్తూ, మా కేంద్ర గౌరవ సలహాదారు హరి అశోక్ కుమార్,సీ ఈ ఓ జయశ్రీ సలహాలు తీసుకుంటూ, జిల్లా సంక్షేమ అధికారి నరేశ్ పర్యవేక్షణలో



సేవలు అందిస్తున్నాము. సఖి ద్వారా అందిస్తున్న సేవలను బాధిత మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.

**అతివలకు ఆసరా:**

**హరి అశోక్ కుమార్ న్యాయవాది, సఖీ గౌరవ సలహాదారు, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు**

వరకట్న వేధింపులు, అత్యాచారాలకు గురవడం, వ్యభిచార గృహాల్లో మగ్గడం, విడాకుల వరకు వెళ్లిన జంటలకు, నిరాదరణకు గురైన వృద్ధులకు, గృహ హింసలు ఎదుర్కొంటున్న మహిళలకు సఖీ కేంద్రం ఆసరాగా నిలుస్తోంది. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సత్వర స్పందన, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కృషి, జిల్లా కలెక్టర్ రవి చొరవతో సఖీ కేంద్రానికి జిల్లా కేంద్రంలో సొంత భవనానికి స్థలం, నిర్మాణం కు నిధులు మంజూరు కాగా సకల సౌకర్యాలతో కూడిన సఖి భవనం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ రవి సూచనలు సఖీ సిబ్బంది పాటిస్తుండడం, భాదిత మహిళలకు సత్వర సేవలు అందిస్తూ రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలవడం హర్షణీయం.

## అనారోగ్యంతో బాధపడుతున్న వార్డు సభ్యుని తండ్రిని పరామర్శించిన ఎంపీపీ, జడ్పీటీసీ

**కొడిమ్యాల జూలై 19 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన పంచాయతీ వార్డు సభ్యులు మొగిలి రాకేష్ తండ్రి దేవయ్య ను పరామర్శించిన కొడిమ్యాల మండల ఎంపీపీ మేనేని స్వర్ణలత రాజనర్సింగరావు, జెడ్పిటిసి పునుగోటి ప్రశాంతి కృష్ణారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, వైసీపీ పర్లపెల్లి ప్రసాద్, ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపీటీసీలు సామల లక్ష్మణ్, బసనవేని మహేష్, రామకృష్ణాపూర్ ఉప సర్పంచ్ పులి మనోహర్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్, కాముని శ్రీనివాస్. బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎంద్రికాయల శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నేరెళ్ల మహేష్, హనుమండ్ల అజయ్ రెడ్డి, ఎయిర్టెల్ సాయికుమార్, తదితరులు పరామర్శించినారు.



## జగిత్యాల జిల్లా ను ముంపు జిల్లాగా ప్రకటించాలి

- కాంగ్రెస్ నాయకుడు కృష్ణారావు

**ధర్మపురి జూలై 19 (ప్రజా మంటలు) :** మండలం తిమ్మాపూర్ గ్రామంలో మొన్న వచ్చినటువంటి వరుదలతో దెబ్బ తిన్న స్మశానవాటికను కాంగ్రెస్ నేత జువ్వాడి కృష్ణ రావు సందర్శించారు. ధర్మపురి. బురుగుపల్లి. తిమ్మాపూర్ గ్రామంలో వరదలు వచ్చి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని జువ్వాడి కృష్ణ రావు అన్నారు. వరదల వలన ధర్మపురి పట్టణంలో చాలా వరకు ఇండ్లు కూలిపోయాయి అని, తిమ్మాపూర్. బురుగుపల్లి గ్రామాల్లో ఇండ్లు కూలిపోయిన వారికి యుద్ధ ప్రతిపదికన ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల తక్షణ సహాయం చేయాలి అని జువ్వాడి కృష్ణ రావు కోరారు. అదే విధంగా ధర్మపురి పట్టణంలోని వరదల వల్ల దుకాణ దారులు చాలా నష్టపోయారు వారికి కూడా ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి మా జగిత్యాల జిల్లాని కూడా ముంపు జిల్లా గా ప్రకటి%శీ%చి నిధులు విడుదల చేసి నష్టపోయిన రైతులను. ప్రజలను ఆదుకోవాలని అన్నారు. వీరి



వెంట యువజన కాంగ్రెస్ నాయకులు లింగాల హరీష్ గౌడ్, కొమురయ్య, శేఖర్, వెంకటేష్, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

## పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు ఆర్థిక సహాయం






**ఇబ్రహీంపట్నం జూలై 19 (ప్రజామంటలు):** ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాల వలన మండలంలోని వివిధ గ్రామాలలో మొత్తం 73 ఇండ్లు పాక్షికంగా కూలడంతో, ఇట్టి 73 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం కింద, ఒక్కొక్కరికి 3,200/- రూపాయల చొప్పున మొత్తం 73 మందికి 2,33,600/- రూపాయలను ఎంపీపీ జజలా భీమేశ్వరి , జడ్పిటిసి కంఠం భారతి, తహశీల్దార్ మాహేశ్వర్ పంపిణీ చేయడం జరిగినది. కార్యక్రమంలో ఆర్ఐ భూమేశ్, కో ఆప్షన్ మెంబర్ చిన్న రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు లు, ఉప సర్పంచ్ లు, విఆర్ఓ రవి, కంఠం రమేష్, జజలా జగన్ రావ్, జెడి సుమన్ మరియు వివిధ గ్రామాల వీఆర్ఏ లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకొని భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి

**బీజేపీ మండల అధ్యక్షులు కట్ట మహేష్**

**గొల్లపల్లి జులై 19 (ప్రజామంటలు):** గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 735లో రెండు


భారతీయ జనతా పార్టీ
గొల్లపెల్లి మండల శాఖ
కట్ట మహేష్
మండల అధ్యక్షులు
విషయము : ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కేటాయించిన ప్రభుత్వ భూమి సర్వే నెం... లో ఎ॥ 2-25 గుంటల భూమికి హద్దులు చూపించుట గురించి.
పై విషయమును పురస్కరించుకొని, తమరికి మనవి చేయునది ఏమనగా, గొల్లపెల్లి మండల కేంద్ర... గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సర్వే నెం. 735 లో ఎ॥ 2-25 గుంటల ప్రభుత్వ... కేటాయించినారు. ఇప్పటి వరకు కేటాయించిన ప్రభుత్వ భూమికి హద్దులు చూపకపోవడం వలన... గోడ నిర్మాణమునకు ఆలస్యం జరుగుతున్నది. హద్దులు నిర్ణయించకపోవడం వలన...

ఎకరాల ఇరవై ఐదు గుంటలు రెవెన్యూ అధికారులు కేటాయించారు కేటాయించిన భూమికి హద్దులు చూపకపోవడంతో పక్కనే ఉన్న భూకబ్జాదారుడు అక్రమంగా ప్రభుత్వ భూమిలోకి ప్రవేశించి అక్రమంగా బావులు తవ్వుకొని తమ స్వంతానికి ఉపయోగించుకుంటున్నారని బీజేపీ మండల అధ్యక్షులు కట్ట మహేష్ జగిత్యాల జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమికి హద్దులు చూపక పోవడంతో ప్రహరిగోడ నిర్మాణానికి మంజూరు అయిన 20 లక్షల నిధులు దుర్వినియోగమవుతాయని అన్నారు. ప్రభుత్వ భూమికి హద్దులు చూపెట్టినట్లైతే కళాశాల విద్యార్థులకు క్రీడాకారులకి ఉపయోగపడుతుందని సంబంధిత అధికారులు కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకొని భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## డిఎస్ఈ ముట్టడిని విజయవంతం చేయాలి

**అందే సురేందర్**

**మల్లాపూర్ జూలై 19 (ప్రజామంటలు):** మోడల్ స్కూల్లో దీర్ఘకాలికంగా



పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 28వ తారీఖున తలపెట్టిన డిఎస్ఈ ముట్టడిని విజయవంతం చేయాలని టిఎస్ ఎంఎస్టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు అందే సురేందర్ ఒక ప్రకటనలో కోరారు. మల్లాపూర్ స్కూల్ ఆవరణలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ముట్టడికి సంబంధించిన సమావేశము మరియు పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఇట్టి సమావేశం లో అధ్యక్షుడు మాట్లాడుతూ వెంటనే టీచర్లకు 317 అమలుపరిచి బదిలీలు ప్రమోషన్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇట్టి సమావేశంలో ప్రిన్సిపల్ ఆలీముద్దీన్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధితులకు తక్షణ సాయం అందించిన ప్రజాప్రతినిధులు

**గొల్లపల్లి జులై 19 (ప్రజామంటలు):** ఇటీవల కురిసిన భారీ వారసుల కారణంగా దెబ్బతిన్న ఇళ్లకు బాధితులకు ప్రభుత్వ అందజేసిన తక్షణ సహాయం గొల్లపెల్లి మండలం లోని తిరుమలాపురం పిడి రంగరాయపల్లె గొల్లపల్లి గ్రామంలో ఎంపీపీ నక్క శంకరయ్య జెడ్పిటిసి గోస్కుల జలంధర్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇండ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం వారికి అండగా ఉందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. రాష్ట్ర సంఘ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టి కి తీసుకెళ్లి బాధితులకు అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. 3 గ్రామాల్లో 21 మంది బాధితులకు ఒక్కొక్కరికి రూపాయలు 3,200 చొప్పున తక్షణ సాయం అందజేసినట్లు తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ ఆవుల సత్యం సర్పంచ్ల ఫోరం మండల శాఖ అధ్యక్షుడు ఎర వేణి రమేష్, సర్పంచులు ముస్క నిశాంత్ రెడ్డి, ఉప సర్పంచులు మారం రాజశేఖర్, ఎంపీటీసీలు గోవిందుల లావణ్య జలపతి, నాయకులు మారంపల్లి బాబు కోఆప్షన్ సభ్యులు మహ్మద్ అలీ తాసిల్దార్ దూలం మధు గౌడ్ ఆర్ ఐ రాజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ల ఎదుట 23 తేదిన వీఆర్ఎల ధర్నా

**హన్మకొండ జూలై 20 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలోని వీఆర్ఎలకు పేస్కేల్ ను ప్రభుత్వం అమలు చేయాలని సంఘం రాష్ట్ర ఐకాస చైర్మన్ మినుగు రాజయ్య డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ భవన్లో జరిగిన సమావే శానికి ఉమ్మడి జిల్లా నుంచి రెండు వేల మందికి పైగా వీఆర్ఎలు హాజరయ్యారు. వీఆర్ఎలకు ఉద్యోగ భద్రత కల్పించి, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. సమస్యల సాధనకు 23న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట నిరసన చేపడుతామన్నారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే 25 నుంచి సమ్మె చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర కన్వీనర్ మాధవనాయుడు మాట్లాడుతూ చాలిచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా ఐకాస కమిటీలను ప్రకటించారు. రాష్ట్ర, జిల్లా బాధ్యులు రమేశ్, శిరీషారెడ్డి, రాములు, గోవింద్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీలో ఉచిత పోటీ పరీక్షల శిక్షణ

**హన్మకొండ జూలై 20 (ప్రజామంటలు):** కాకతీయ విశ్వవిద్యాలయంలో చదువుంటున్న విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు వీలుగా వర్సి టీలో ఉచిత పోటీ పరీక్షల కేంద్రం ఏర్పాటు చేశారు. సోమవారం ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేశ్ అందిస్తున్నామని, గ్రంథాలయంలో పుస్తకాలను అందుబాటులోకి తెస్తామన్నారు. శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని రిజిస్ట్రార్ ఆచార్య వెంకట్రాం రెడ్డి సూచించారు. పోటీ పరీక్షల సంచాలకులు డా. నాగయ్య, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య మల్లారెడ్డి, ఆచార్యులు రామచంద్రం, వెంకటేశ్వర్లు, బ్రహ్మేశ్వరి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ డా. భోగ శ్రావణి ప్రవీన్

**జగిత్యాల జూలై 19 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తా లో నూతనంగా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన



చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీన్, త్వరలో జగిత్యాల పట్టణంలో అన్ని ప్రధాన కూడళ్లు అభివృద్ధి చేస్తామని తెలిపారు. పాత బస్టాండ్ కూడలి, కొత్త బస్టాండ్ కూడళ్లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని త్వరలో ఆకర్షణీయంగా తీర్చిదిద్ది అందుబాటులోకి తీసుకొస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పంబాల రామ్, కప్పల శ్రీకాంత్ నాయకులు బద్ధం జగన్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై యువతకు అవగాహన

**హన్మకొండ జూలై 19 (ప్రజామంటలు):** సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి హానితోపాటు మానవ మనుగడకు ప్రమాదకరమని




వరంగల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ అన్నారు. మంగళవారం సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ నిర్వహిస్తున్న నో ప్లాస్టిక్ సేవ్ ఎర్త్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో "సే నోటూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్" పోస్టర్ ను అజీజ్ ఖాన్ ఆవిష్కరించి మాట్లాడుతూ మానవునికి వంశపారంపర్య లక్షణాల కన్నా పరిసర ప్రభావాల వలన మంచి ఆరోగ్యకరమైన లక్షణాలు వస్తాయని, ప్లాస్టిక్ వాడకుండా ప్రజలంతా సహకరించాలని కోరారు. భవిష్యత్తు మన వారసుల కోసం భూమిని అన్ని రకాలుగా మానవ నివాస యోగ్యంగా పరిరక్షణ చేసుకోవాలని కోరారు. అధికంగా ప్లాస్టిక్ వినియోగం వల్లనే కాన్సర్ వ్యాధులు, చర్మ వ్యాధులు కలుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న నిమ్మల శ్రీనివాస్ ను అభినందించారు గ్రంథాలయంలోని విద్యార్థులకు కరపత్రాలు అందించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కందుల సృజన్ కాంత్, నేను సైతం ఫౌండేషన్ రావుల రమేష్ గౌడ్, సీనియర్ అధ్యాపకురాలు సాగంటి మంజుల, కుడికందుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు పడి ఇల్లు ధ్వంసం

### నిరాశ్రయులైన కుటుంబానికి 8వ డివిజన్ కార్పొరేటర్ సహాయం

**హన్మకొండ జూలై 20 (ప్రజామంటలు):** జిల్లా 8వ డివిజన్ పరిధిలోని



బుద్ధభవన్ సమీపంలో భారీ వర్షాల కారణంగా గోకారపు రాజేశ్వరి ఇంటి పై చెట్టు పడడంతో ఇల్లు ధ్వంసం అయ్యింది. 8వ డివిజన్ కార్పొరేటర్ బైరి లక్ష్మికుమారి తరపున శ్రవణ్ కుమార్ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నిత్యావసర సరుకులు 25 కేజి ల సన్నబియ్యం మరియు 1 కేజి పప్పు,1 కేజి నూనె అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికులు బిజెపి కార్యకర్తలు ఇప్ప రాకేశ్, కోమల్, పాల్గొన్నారు.




**లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ 320 ఎఫ్ జిల్లా పూర్వ గవర్నర్ లయన్ తమ్మెర లక్ష్మీనరసింహారావు పుట్టినరోజు రాజరాజేశ్వరీ అనాధ ఆశ్రమములో నిత్యావసర సరకులు లయన్స్ క్లబ్ ఆబాద్ జనగామ ఆధ్వర్యములో వితరణ. పాల్గొన్న అధ్యక్షులు బచ్చు రమేష్, కార్యదర్శి గట్టు రాధాకృష్ణ, కోశాధికారి రేణుకుంట కృష్ణ, జిల్లా ఉప కార్యదర్శి యమసాని శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి నాగబండి రవీందర్, జిల్లా కోశాధికారి అల్లాడి ప్రభాకర్రావు, బచ్చు సురేష్, హరీష్, మహేష్, రాహుల్.**

## ప్రకృతి సిద్ధమైన పండ్ల మొక్కలను ఎక్కువగా నాటాలి

**చిల్పూర్ జూలై 19 (ప్రజామంటలు):** పచ్చదనం పెంచేందుకు మొక్కలను విస్తృతంగా నాటాలని, ప్రకృతి సిద్ధమైన ఉపయోగకరమైన మొక్కలనే ఎక్కువగా నాటాలని జిల్లా కలెక్టర్ సి. హెచ్. శివలింగయ్య తెలిపారు. మంగళవారం కలెక్టర్ చిల్పూర్ మండలం కృష్ణాజిగూడెం లో తెలంగాణ హరితహారం పురస్కరించుకుని ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జడ్పి చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి తో కలిసి చెరువు గట్టు వద్ద మొక్కలను నాటారు. అనంతరం అదే గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ హరితహారం లో 31లక్షల మొక్కలను నాటాలన్న లక్ష్యం పెట్టుకోగా రాష్ట్రంలోని అడవి శాతం తక్కువగా ఉన్న 18 జిల్లాలో జనగామ జిల్లా ఒకటని 1.5 శాతం మాత్రమే ఉందని, 4శాతం పెంచేందుకు చర్యలు చేపట్టి 4లక్షల మొక్కలను నాటేందుకు ప్రణాళిక చేపట్టామన్నారు. గీత కార్మిక సంఘం తెలిపిన విధంగా గిరిఖతాడు చెట్లను కూడా నాటింపజేస్తామన్నారు. అనంతరం గ్రామంలో పల్లె ప్రగతిలో చేపట్టిన పథకాల వినియోగంపై మాట్లాడుతూ వైకుంఠధామాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. గ్రామ ప్రజలు తెలిపిన సమస్యలపై కలెక్టర్ స్పందిస్తూ విద్యుత్ శాఖ అధికారులును పంపి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గీత కార్మికుల చెల్లించవలసిన ఎక్స్గ్రేషియా చెల్లింపుకు చర్యలు తీసుకుంటామన్నారు. జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ.... గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు తప్పనిసరిగా గ్రామంలో పర్యటిస్తారని తెలియజేశారు క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులను ఆదేశించారు. గ్రామపంచాయతీ భవనం ఏర్పాటుకు సీసీ రోడ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ హరితహారం లో భాగంగా ఈత ఖర్జూర చెట్లు నాటామని వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరంలో నాటిన చెట్లను 94% పరిరక్షించామని ప్రస్తుతం నాటిన చెట్లను 100% పరిరక్షించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు భాగస్వామ్యంతో కృషి చేయాలన్నారు గౌడ సంఘం విజ్ఞప్తి మేరకు తప్పనిసరిగా ఎక్స్గ్రేషియా మంజూరుకు చర్యలు తీసుకుంటామని గీత



కార్మికులందరూ ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జడ్పిసిఈఓ విజయలక్ష్మి, డిఆర్డిఏ పిడి రామ్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకులు కృష్ణప్రియ, ఎంపీటీసీ సాదమ్ నరసింహులు, గ్రామ సర్పంచ్ పుట్ట ఆంజనేయ, దేవి, రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రోళ్ల వాగు కరకట్ట తాత్కాలిక మరమ్మతు పనులు వెంటనే చేపడతాం

- మంత్రి కొప్పుల ఈశ్వర్
- శాశ్వత పరిష్కారం కోసం సీఎం కేసీఆర్ కు నివేదిక అందిస్తాం

**జగిత్యాల జూలై 19 (ప్రజామంటలు):** రోళ్ళ వాగు పాత కట్టకు తాత్కాలిక మరమ్మత్తులు చేసి పంటలు కాపాడేందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేపడతామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. మంగళవారం బీర్పూర్ మండలంలోని రోళ్ళవాగు ప్రాజెక్టును జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్మన్ జగిత్యాల ఎమ్మెల్యే తో కలిసి మంత్రి పరిశీలించారు. 13 వేల ఎకరాల అదనంగా సాగునీరు అందించేందుకు రూ.100 కోట్ల వ్యయంతో రోళ్ళవాగు చెరువు సామర్థ్యాన్ని 0.25 టీఎంసీల నుంచి 1 టీఎంసీ పెంచే పనులు చేపట్టీ 60% పైగా పూర్తి చేశామని మంత్రి అన్నారు. భారీ వర్షాల కారణంగా రోళ్ళ వాగు పాత కట్ట తెగిపోయిందని, పంట పొలాలు పూర్తిగా ఇసుక మేటలతో నిండిపోయాయని మంత్రి తెలిపారు. 25 వేల ఎకరాల సాగుభూమి రోళ్ళ వాగు పై ఆధారపడి ఉన్నందున, ప్రస్తుత వర్షాకాల సీజన్ కోసం తాత్కాలిక మరమత్తు పనులు చేపట్టి సాగుకు వినియోగం ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులతో చర్చించి రోళ్ళ వాగు ప్రాజెక్టు శాశ్వత పరిష్కారం కోసం ప్రతిపాదనలు తయారు చేసి 2,3 రోజుల్లో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుని వెళ్తామని మంత్రి పేర్కొన్నారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు శాశ్వత పరిష్కారం కోసం సీఎం కేసీఆర్ సానుకూల నిర్ణయం తీసుకోన్ని త్వరలో పనులు ప్రారంభిస్తామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జి.రవి, జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఇరిగేషన్ సీఈ సుధాకర్ రెడ్డి,



డిసిసిబి చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 18 నెలల బాలుడిని రక్షించిన 108 సిబ్బంది

**భీమదేవరపల్లి జూలై 19 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా, వేలేరు మండలం గుండ్లసాగర్, బిలియన్ నాయక్ తండాకు చెందిన 18 నెలల మురావత్ శివన్ ఫిట్స్ చేత బాధపడుతు స్పృహ కోల్పోయాడు. వెంటనే 108 కి ఫోన్ చేయడంతో 108 సిబ్బంది బాబును పరీక్షించి వెంటనే సీపీఆర్ చేయడంతో స్పృహ వచ్చిన బాబును డాక్టర్ శ్రీకాంత్ సూచనలతో ఆక్సిజన్ అందిస్తూ హన్మకొండ లోని ప్రైవేట్ హాస్పటల్ కి తరలించారు. తన బాబుని సిపీఆర్ చేసి బ్రతికించిన 108 సిబ్బందికి గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారా అంబులెన్స్ అందించిన ఎమ్మెల్సి పల్లా రాజేశ్వర్ రెడ్డికి బాబు తండ్రి రవి కృతజ్ఞతలు తెలియజేశారు.



జూనియర్ ఎన్టీఆర్, మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ మల్టీస్టారర్‌గా దర్శక ధీరుడు రాజమౌళి రూపొందించిన భారీ బడ్జెట్ చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్'. ఈ ఏడాది మార్చి 25న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా రికార్డు స్థాయిలో కలెక్షన్స్ రాబట్టింది. ప్రపంచవ్యాప్తంగా రూ. 1100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి రికార్డు సృష్టించింది. విజువల్ ఎఫెక్ట్స్, మ్యూజిక్, యాక్టింగ్.. ఇలా అన్ని కోణాల్లో తిరుగులేదు అనిపించింది ఈ మూవీ. అలాగే అనేక మంది హాలీవుడ్ సెలబ్రిటీలను పొగిడేలా చేసింది ఈ చిత్రం. ప్రస్తుతం ఓటీటీలో కూడా రచ్చ చేస్తున్న ఈ మూవీ గురించి ఎంత చెప్పిన తక్కువే. అయితే తాజాగా 'ఆర్‌ఆర్‌ఆర్' మరోసారి నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇంటర్వెల్ ఎంట్రీ సీన్ ఎంత అద్భుతంగా ఉందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఒక ట్రక్కులో పులులు, ఎలుగుబంట్లు, జింకలు, నక్కలతో తారక్ ఇచ్చే వైల్డ్ ఎంట్రీ మాములుగా ఉండదు. థియేటర్‌లో చూసిన ప్రతీ ప్రేక్షకుడు నోరు వెళ్లబెట్టేలా చేసింది ఈ సీన్. ఇప్పుడు ఈ ఎంట్రీ సీన్ నెట్టింట్లో సందడి చేస్తుంది. ఓ విదేశీ యూజర్ ఈ సీన్ వీడియోను ట్విటర్‌లో షేర్ చేయగా అతి తక్కువ సమయంలోనే 12 మిలియన్ వ్యూస్‌ను సొంతం చేసుకుంది. అంతేకాకుండా ఈ సీన్‌ను షేర్ చేస్తూ ఆ యూజర్ చేసిన వ్యాఖ్యలు తెలుగు సినీ ఇండస్ట్రీ గర్వపడేలా ఉన్నాయి.

## తారక్ వైల్డ్ ఎంట్రీ.. నెట్టింట్లో రచ్చ రంభోలా..




## వివాదంలో శ్రావణ భార్గవి.. అన్నమయ్య సంకీర్తనపై ఆగ్రహం

అనేక గీతాలను ఆలపించి టాలీవుడ్ ప్రముఖ సింగర్‌గా గుర్తింపు పొందింది శ్రావణ భార్గవి. అయితే గత కొద్ది



కాలంగా ఆమె చేతిలో ఎలాంటి సినిమాలు లేవు. కానీ సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్‌గా ఉంటోంది. ఆమె తాజాగా వివాదంలో చిక్కుకుంది. అందుకు కారణం ఆమె పాడిన పాటే. విషయంలోకి వెళితే..తిరుమల శ్రీవారిని తన పద సంకీర్తనలతో మెప్పించి, మైమరపించిన తొలి తెలుగు వాగ్గేయ కారుడు అన్నమాచార్యుల సంకీర్తలను శ్రావణ భార్గవి పాడటంతో ఈ వివాదం మొదలైంది. శృంగార సంకీర్తన పట్ల గాయని శ్రవణా భార్గవి చేసిన వీడియోపై అన్నమయ్య వంశస్తుడు హరినారాయణ చార్యులు మండిపడుతున్నారు. అన్నమయ్య పెద్ద కుమారుడు పెద తిరుమలాచార్యులు వెంకటేశ్వర స్వామికి అభిషేకం కైంకర్యం చేస్తూ భక్తి భావంతో పాడిన కీర్తనను శ్రావణ భార్గవి వివిధ భంగిమల్లో కనిపిస్తూ, కాళ్లు ఊపుతూ పాడి చిత్రీకరించడం పట్ల తప్పుబట్టారు. అలాగే ఆమె అందాన్ని వర్ణించడానికి ఆ కీర్తనను ఉపయోగించటం తప్పు అని ఆగ్రహిస్తున్నారు. ఈ విషయంపై శ్రావణ భార్గవితో మాట్లాడితే ఆమె బాధ్యతరాహిత్యంగా సమాధానిచ్చిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని టిటిడి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళతానని, అవసరం అయితే కోర్టుకు కూడా వెళ్తామని ఆయన అన్నారు.

## ఘనంగా శిథిలా భవాని పండుగ

**కరీంనగర్ జూలై 19 (ప్రజామంటలు):** మానేరు డ్యాం కట్టకింద బంజారాల ఆరాధ్య దైవం శిథిలా భవాని పండుగను బంజారాలు



అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. పంటలు బాగా పండాలని, పశు సంపద సమృద్ధిగా ఉండాలని, ఆశాడ, శ్రావణమాసంలో ప్రబలి అంటు రోగాలు గ్రామాల్లోకి రాకుండా నివారించాలని బంజారాలు తమ దేవతలను కోరుకున్నారు. బంజారాలు చేసిన సాంప్రదాయ నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు, గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ బీమా సాహెబ్, సుడా డైరెక్టర్ భూఖ్య తిరుపతి నాయక్, షెడ్యూల్ తెగల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచంద్రనాయక్, ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు బానోత్ కిషన్ నాయక్, తిరుపతి, శివరాజు నాయక్, నరేష్, తిరుపతి నాయక్, రాములు నాయక్, రాజు నాయక్, శ్రావణ్ నాయక్, మోహన్ నాయక్, రవీందర్ నాయక్, లక్పతి, భాస్కర్ నాయక్ సోమా నాయక్, నరసింహ నాయక్ పాల్గొన్నారు.

## మంత్రి కొప్పులను కలిసిన రాష్ట్ర కార్యదర్శి, శివరాత్రి తిరుపతి

**గొల్లపల్లి జులై 19 (ప్రజామంటలు):** తెలంగాణ వడ్డెర యువజన




సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు అండ్ చైర్మన్ శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు ఈరోజు కరీంనగర్ లోని వారి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంలో రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయిన శివరాత్రి తిరుపతి కి మంత్రి శుభాకాంక్షలు తెలియపరిచారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ.... ఈ రాష్ట్రంలో వడ్డెర కులస్తులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న వడ్డెర కులస్తులను అన్నిరంగాల్లో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని మంత్రి ని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మగేని మహేష్, దండ్ల నారాయణ, లక్ష్మణ్, తిరుపతి విజయ్ గంగాధర్, క్రిష్ణ, మధు, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిసిటీ కి దేవుళ్లను సైతం వదలని తెరాస నేతలు

**సికింద్రాబాద్ జులై 19 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులు ఇటీవల తమ ప్రచారాలకు చివరికి ఆద్యాత్మిక




మందిరాలు, దేవాలయాలను కూడ వదలిపెట్టడం లేదని బేగంపేట డివిజన్ భారతీయ జనతా పార్టీ ఓబీసీ ప్రెసిడెంట్ తర్కంపేట శ్రవణ్ ఒక ప్రకటనలో వాపోయారు. దేవాలయాలను రాజకీయ నాయకుల ప్రచార అడ్డాగా మార్చి భక్తుల మనోభావలతో భంగం కలిగిస్తున్న బేగంపేట డివిజన్ కార్పొరేటర్ టి.మహేశ్వరీ శ్రీహరి లకు కనీస అవగాహన లేకపోవడం విచారకరమన్నారు. ఇటీవల బోనాల ఉత్సవాల సందర్బంగా దేవతల చిత్రపటాలు కలిగిన దేవాలయాల బోర్డులకు మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ఫ్లెక్సీలు కట్టడం వారి అహంకారానికి, బాధ్యత రాహిత్యానికి నిదర్శనంగా ఉందని శ్రవణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవతలను కించపరిచిన సదరు టీ.ఆర్.ఎస్ నాయకులు వెంటనే ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, భవిష్యత్ లో ఇలాంటి తప్పిదలు చేయకుండా జాగ్రత్తగా ఉండాలని డిమాండ్ చేశారు. హిందువులను బొందుగులు అని కించపరిచిన సీఎం కేసీఆర్ తోవలోనే మిగితా ఆ పార్టీ నాయకులు నడవడం వారి పతనానికి నాంది అని అన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com